ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం 23 ఆగస్టు 2017 పేజీలు 16

సంచలనం లేదు. భయపడినట్లు ప్రశ్నలు లేవు. ఆందోళన చెందినట్లు ఇరికించే విధంగా పోలీసులు ఆధారాలను చూపలేదు. ఇద్దరు ఎమ్మెల్యేలు లోపలికి వెళ్లే సమయంలో ఒకింత ఆందోళనతో వెళ్లినా వచ్చిన తర్వాత మాత్రం పోలీసులు ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు ఇచ్చినట్లు ఆరోపణలు చేశారు. మంగళవారం విచారణ జరిగిన తీరు మొత్తాన్ని వివరించారు. బయటకు వచ్చిన తర్వాత బెట్టింగ్ వ్యవహారంతో తమకు ఎలాంటి సంబంధం లేదని చెప్పి కేసును పూర్తి స్థాయిలో విచారించి వాస్తవాలు తేల్చాలని పోలీసులను కోరటం గమనార్హం. మరోవైపు విచారణకు కొనసాగింపుగా ఈ నెల 27వ తేదీన మరోసారి పోలీసుల ఎదుట హాజరుకావాలని ఎమ్మెల్యేలు ఇద్దరికీ ఆదేశాలు జారీ చేశారు. దీంతో విచారణ ఇంకా ముగియలేదన్న సంకేతాలను పోలీసులు ఇచ్చారు. మొదటి సారి విచారణలో సాదాసీదా ప్రశ్నలనే పోలీసులు సంధించారు. పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించారా? మరేదైనా కోణంలో ఇలా చేశారా? అనే సందిగ్ధత చోటు చేసుకుంది.

పోయి.. రావలెను!

● 27న మరోసారి హాజరు ● అందరిలో ఉత్కంఠ ● ఎమ్మెల్యేలకు జగన్ ఫోన్.. భరోసా



ఉదయం 10.55 గంటలు.

ఏపీ 26 బీఈ 2499 నెంబరు వాహనం జిల్లా పోలీసు కార్యాలయం దగ్గరకు వచ్చింది. అందులో నుంచి నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దిగారు. ప్రధాన ద్వారం దగ్గర దిగి.. నడుచుకుంటూ లోనికి వెళ్లారు. అప్పటి నుంచి విచారణ పూర్తయిన తర్వాత మధ్యాహ్నం 1.40 గంటలకు తిరిగి బయటకు వచ్చారు.

ఉదయం 11.58 గంటలు.

ఏపీ 26 బీసీ 1144 నెంబరు వాహనం వేగంగా వచ్చింది. నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ నేరుగా వాహనంలోనే జిల్లా పోలీసు కార్యాలయంలోకి వెళ్లారు. అప్పటికే కోటంరెడ్డి విచారణ జరుగుతుండటంతో పోలీసు కార్యాలయంలోనే కూర్చున్నారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో విచారణకు వెళ్లి.. 3.15 గంటలకు తిరిగి బయటకు వచ్చారు. దీని తర్వాత ఇద్దరు ఎమ్మెల్యేలు కలిసి విలేకరులతో మాట్లాడారు.

ఈనాడు, నెల్లూరు

ఇద్దరు ఎమ్మెల్యేలను కేవలం గంట వ్యవధి చొప్పున మాత్రమే విచారించాలని పోలీసులు భావించారు. మొత్తం వ్యవహారంలో కృష్ణసింగ్ చెప్పిన మాటలే పోలీసులు కీలకంగా తీసుకున్నారు. మంగళవారం ఇద్దరు ఎమ్మెల్యేలను విచారించిన ప్రశ్నల్లో దాదాపు ఇవే ప్రధానంగా ఉన్నాయి. వాటి చుట్టూనే విచారణ జరిగింది. ఎన్నికల సమయంలో, 2017లో జరిగిన ఐపీఎల్ ప్రపంచ కప్ పోటీల సమయంలో నగదు అందిందా? అనే కోణంలో అడిగారు. నగదు బ్యాంకు ఖాతాల ద్వారా బదిలీ జరిగిందా? ఇతర మార్గాల్లో వచ్చిందా? అనే విషయమై పోలీసులు పూర్తి విషయాలను బహిర్గతం చేయలేదు. నగదుకు సంబంధించి ఎమ్మెల్యేలు ఇద్దరి నుంచి అవునా? కాదా? అనే విధంగా సమాచారాన్ని సేకరించారు. ఈ వ్యవహారంలో ఇద్దరు ఎమ్మెల్యేలు కృష్ణసింగ్‌తో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవనే విషయాన్ని చెప్పారు. ఎమ్మెల్యేలు ఇద్దరూ ఏం చెబితే. . అవే అంశాలను కాగితాలపై రాసి.. చివర్లో ఇద్దరితో సంతకాలు తీసుకున్నారు. ఈ మొత్తం తతంగం ముగిసేప్పటికి నాలుగు గంటల వ్యవధి పట్టింది. ఇందులో 2.40 గంటలు గ్రామీణ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని, 1.15 గంటలు పట్టణ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్‌ను విచారించారు.

పోలీసులు మరో అడుగు ముందుకు

విచారణ సమయంలో జరుగుతున్న సంభాషణ మొత్తాన్ని వీడియో తీయించారు. కేవలం సంతకాలు చేసిన ధ్రువీకరణ పత్రాలు సరిపోయినా.. వీడియో రికార్డింగ్ ఆధారంగా చేసుకుని మరిన్ని ప్రశ్నలను తయారు చేయటానికి అవకాశం ఉంటుందన్న ఆలోచనతో ఇలా చేశారు. దీంతో తదుపరి ప్రశ్నావళి తయారు చేయటానికి ఇప్పటి నుంచే సన్నద్ధత మొదలైంది.

● విచారణ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత జిల్లా ఎస్పీ పలువురు పోలీసు అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎమ్మెల్యేలను విచారించిన తీరు.. తదుపరి ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది. ఇద్దరు ఎమ్మెల్యేలను విచారించిన అదనపు ఎస్పీ, ఇతర అధికారులను పిలిపించి క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.

కిం కర్తవ్యం? ..7లో

బాలికపై కన్నతండ్రి అత్యాచారం ..13



వెంకటాచలం: గొలగమూడిలో మంగళవారం రాత్రి పెద్ద శేషవాహనంపై వెంకయ్య స్వామి ..6



3

నెల్లూరు: మంగళవారం బ్యాంకు ఉద్యోగుల సమ్మెలో మాట్లాడుతున్న ఏఐబీఈఏ జిల్లా కార్యదర్శి ఉదయకుమార్

ఆంధ్ర కేసరి.. టంగుటూరి

నాయుడుపేటలో ప్రకాశం బాల్యం ● నేడు జయంతి



దాతలు ఏర్పాటు చేసిన ప్రకాశం పంతులు విగ్రహం


నాయుడుపేటలో టంగుటూరు ప్రకాశం చదివిన పాఠశాల

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు చదువుకున్న నాయుడుపేట పట్టణంలోని ప్రాథమిక పాఠశాల నేటి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోంది. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని ఆ పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో ఉన్నారు. ప్రకాశం పంతులు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా ప్రకటించిన సందర్భంగా ఆయన ప్రాథమిక విద్యను పూర్తిచేసిన ఆదర్శ పాఠశాలపై న్యూస్‌టుడే కథనం..

న్యూస్‌టుడే, నాయుడుపేట

ప్రకాశం పంతులు సొంత ఊరు ప్రకాశం జిల్లా వల్లూరు. మేనమామ గోపాలకృష్ణయ్య ఇంటి వద్ద ఉంటూ అక్కడే ఉన్న వీధిలోని బడిలో చదువుకునేవారు. అప్పట్లో వర్షాలు లేక కరువు సంభవించడంతో గోపాలకృష్ణయ్య 1878లో వెంకటగిరిరాజుల సంస్థానంలో ఉన్న నాయుడుపేట మండలం మేనకూరుకు వలసవచ్చారు. మేనమామ వద్ద ఉంటున్న ప్రకాశం పంతులు స్థానికంగా పడమటి వీధిలో బ్రిటిష్ మిషనరీ సంస్థ నిర్వహిస్తున్న బోర్డు స్కూల్‌లో ఏడో తరగతి వరకు ఆంగ్లవిద్యను నేర్చుకొన్నారు. తరువాత స్థానికంగా ఉన్న హనుమంతరావు నాయుడు సహకారంతో ఎఫ్ఏ, బీఏ చదివారు. లండన్‌లో బారిస్టర్ పూర్తి చేశారు అనంతరం మద్రాసు హైకోర్టులో ప్లీడర్‌గా పనిచేశారు.

నేటికి ప్రకాశం పాఠశాల అంటే ప్రత్యేక గుర్తింపు

బ్రిటిష్ పాలకుల ఆధీనంలో ఉన్న బోర్డు స్కూల్ రేకుల షెడ్డులో కొనసాగేది. 1963లో ఆంధ్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి, మాజీ ఎంపీపీ పెసల జయప్రకాష్ చొరవతో జన్మభూమి పథకం కింద పక్కా భవనం నిర్మించి టంగుటూరు ప్రకాశం పంతులు పాఠశాలగా మార్పు చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయుడు నెల్లూరుపల్లి నాగరాజు... ప్రకాశం పంతులును స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులకు పాఠాలు బోధించి జాతీయ, రాష్ట్ర పురస్కారాలు పొందారు. ఇక్కడ మొదట ఉపాధ్యాయుడుగా పనిచేసిన కుప్పస్వామి క్రమశిక్షణతో కూడిన నైతిక విలువలు కలిగిన విద్యను బోధించేవారు. నేటికీ స్థానికంగా ఉన్నవారు కుప్పస్వామి బడిలో చదివామని గొప్పగా చెప్పుకుంటారు. ఇటీవలే ప్రభుత్వం దీన్ని ఆదర్శ పాఠశాలగా గుర్తించి మౌలిక వసతులు ఏర్పాటు చేసింది.

ప్రకాశం పాఠశాల నవ్యాంధ్రకు ఆదర్శం

- పెసల జయప్రకాష్ మాజీ ఎంపీపీ, పూర్వ విద్యార్థి



నాయుడుపేటలో ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి చదువుకోవడం గర్వించదగిన విషయం. ఈ పాఠశాల నవ్యాంధ్రకు చిహ్నంగా నిలవాలి. ఇందులో భాగంగా ప్రభుత్వం దీన్ని ఆదర్శ పాఠశాలగా గుర్తించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించింది. నేను ఇదే పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తిచేశా. గతంలో కుప్పస్వామి పంతులు లాంటి గురువులు మాకు నైతిక విలువలతో కూడిన విద్యను బోధించారు. ఇలాంటి బోధన అన్ని పాఠశాలల్లోనూ కొనసాగాలి.


విద్యార్థులకు ఆట పరికరాలు

ప్రకాశం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొన్నా

- ఎన్.నాగరాజు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు



ప్రాథమిక విద్యను ప్రకాశం పంతులు పాఠశాలలో పూర్తిచేశా. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయుడినయ్యాను. ఇదే పాఠశాలలో ప్రాధానోపాధ్యాయుడిగా పనిచేసి గుణాత్మకమైన విద్యను అందించడంతో భారత ప్రభుత్వం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు ఇచ్చింది.

విలువలతో కూడిన విద్య

- జి.ప్రభావతమ్మ మాజీ సర్పంచి, పూర్వవిద్యార్థి



ప్రకాశం పంతులు పాఠశాల నైతిక విలువలకు నిలయం. ఆ పాఠశాలలో గతంలో కుప్పస్వామి పంతులు..ప్రకాశం పంతులు జీవితం గురించి తరచుగా వివరించేవారు. వీరి స్ఫూర్తితో చదివి సర్పంచిగా ఎన్నికై పౌరులకు సేవచేసే అవకాశం కలిగింది. ప్రకాశం పంతులు చదివిన పాఠశాలలో నేను చదవడం అదృష్టంగా భావిస్తున్నాను.

సాహితీవేత్తగా రాణించే అవకాశం కలిగింది

- వి.ప్రతిమ, రచయిత్రి, పూర్వ విద్యార్థి



ఆంధ్రకేసరిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత విద్యను పూర్తిచేశా. చిన్నతనంలో ఇక్కడ నేర్పిన అక్షరజ్ఞానంతో రచయిత్రిగా రాణించే అవకాశం కలిగింది. అనేక కథలు, రచనలు రాశాను. నాయుడుపేటకు జాతీయ స్థాయిలో సాహితీపరంగా గుర్తింపు వచ్చింది.

ఆ పాఠశాలలో పనిచేయడం అదృష్టం

- ఎస్డీ బాబు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు



రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిని తయారుచేసిన పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహించటం అదృష్టంగా భావిస్తున్నా. ఇక్కడ నైపుణ్యంతో కూడిన గుణాత్మక విద్యను అందిస్తున్నాం. స్థానిక కౌన్సిలర్లు ఎస్.రఫీ, చిట్టేటి రేవతిల సహకారంతో పాఠశాల ఆవరణలో ఆట పరికరాలు సమకూర్చాం. ఇతర మౌలిక వసతులు ఏర్పాటుచేశాం. ప్రభుత్వం ఈ ఏడాది ఆదర్శ పాఠశాలగా గుర్తించింది.

క్రికెట్ బెట్టింగు రాయుళ్ల అరెస్టు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: ఇంట్లో గుట్టుగా క్రికెట్ బెట్టింగులు ఆడుతున్న ఆరుగురిని ఒకటో నగర పోలీసులు అరెస్టు చేశారు. కరేబియన్ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా మూలాపేట గొల్లవీధిలోని ఓ ఇంట్లో పందేలు ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్సై కరీముల్లా, సిబ్బంది బెట్టింగ్ ఆడుతున్న ప్రకాష్ బాబు, సయ్యద్ ముజాహిద్, అల్తాఫ్, రంగస్వామి సుబ్రహ్మణ్యం, శేఖర్, సయ్యద్ సుల్తాన్ అహ్మద్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి ఒక టీవీ, అయిదు సెల్‌ఫోన్లతో పాటు రూ.7,850లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎర్ర చందనం అక్రమ రవాణా కేసులో జైలుశిక్ష

కావలి (లీగల్), న్యూస్‌టుడే: ఎర్రచందనం దుంగలను అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరికి మూడు నెలల జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా విధిస్తూ కావలి అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పి.చైతన్య మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు 2010 నవంబరు 13వతేదీ కావలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరవరం దాబా హోటల్ సమీపంలో వ్యానులో తరలిస్తున్న ఎర్రచందనం దుంగలను పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ఎ.రవిశంకర్, పుల్లాయప్పలపై నేరం రుజువు కావడంతో శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పును చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఎ.పి.పి. లీలాకుమారి కేసు వాదించారు.

వంచన కేసులో..

ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలు సృష్టించి, భయోత్పాతం సృష్టించిన కేసులో కావలి గ్రామీణ ప్రాంతంలోని గోవిందరెడ్డి, శ్రీనివాసులు, హరి, సుధీర్‌రెడ్డికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కావలి అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పి.చైతన్య తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు ఒకే కుటుంబంలో ఉంటూ నమ్మకంగా కాగితాలపై సంతకం పెట్టించుకొని వంచించాలనే దురుద్దేశంతో నకిలీ పత్రాలను సృష్టించి ఆస్తి చేజిక్కించుకోవడానికి భయోత్పాతం సృష్టించారనే నేరారోపణ రుజువుకావడంతో వీరికి శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పును చెప్పారు.

పాస్‌పుస్తకాల్లో అవకతవకలు : సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పట్టాదారు పాస్‌పుస్తకాల అవకతవకల్లో ఓ రెవెన్యూ ఉద్యోగినిపై జిల్లా కలెక్టరు ముత్యాలరాజు చర్యలు తీసుకున్నారు. ఈమేరకు ఆమెను సస్పెండ్ చేస్తూ మంగళవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్ కార్యాలయ ఏవో మధుసూదన్‌రావు వివరాలమేరకు..కలిగిరి మండలం తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి. జ్యోతి రెండు నెలక్రితం జరిగిన రెవెన్యూ ఉద్యోగుల బదిలీల్లో భాగంగా వింజమూరు నుంచి కలిగిరికి బదిలీపై వచ్చారు. ఆమె కలిగిరిలో పనిచేస్తున్న సమయంలో అక్కడి విలువైన ప్రభుత్వ భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పుట్టించారు. కొందరు ప్రైవేటు వ్యక్తులకు ఈ భూములకు సంబంధించి ఆయా పాస్‌పుస్తకాలు ఇప్పించారని ఆమెపై ఆరోపణలు వచ్చాయి. దీనిపై కలెక్టరు విచారణకు ఆదేశించారు. ఈమేరకు ఆమెను ముత్యాలరాజు సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

భార్య మందలించిందని భర్త ఆత్మహత్య

ముదివర్తి(విడవలూరు), న్యూస్‌టుడే: భార్య మందలించిందని కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న భర్త ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది.. పోలీసుల కథనం ప్రకారం.. ముదివర్తి గ్రామంలోని గాంధీ గిరిజన సంఘంలో చౌటూరు వెంకటశేషయ్య(38) మద్యానికి బానిసై కూలికి వెళ్లిన డబ్బులు ఇంట్లో ఇవ్వకుండా తాగుతుండేవాడు. ఈక్రమంలో సోమవారం ఈవిషయమై భార్య మందలించగా అలిగి వెంకటశేషయ్య బయటకు వెళ్లి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. కాలిన గాయాలతో ఉన్న అతన్ని గమనించిన గ్రామస్థులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిట్టిబాబు తెలిపారు.



బంగారం ధరలు

గ్రాము ధర	రూ. 2786
సవర ధర	రూ. 22,288
వెండి కిలో	రూ. 42,100
వెండి గ్రాము	రూ. 42.10

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు	
సన్నవి	రూ॥ 1,500
పెద్దవి	రూ॥ 3,000
పొదలకూరు	
సన్నవి	రూ॥ 1,000
పెద్దవి	రూ॥ 2,000

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	84
రిటైల్	99
లేయర్	82
బ్రాయిలర్స్	139
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	163
లేయర్ మాంసం	140
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	92
లేయర్	82
బ్రాయిలర్స్	152
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	178
లేయర్ మాంసం	140

పల్లెసీమలకు మహర్దశ



జిల్లాకు మరో కొత్త పథకం వచ్చింది. అక్టోబరు 2వ తేదీ నుంచి ఈ నూతన పథకం అంత్యోదయ మిషన్ పేరుతో పురుడు పోసుకోనుంది. ఇందుకు సంబంధించి అధికారులు వేగంగా నివేదికలు తెప్పించుకుంటున్నారు. ఈ పథకం అమలైతే.. పల్లెసీమలకు మంచిరోజులు వేగంగా రానున్నాయి. ఒకవైపు అభివృద్ధే కాదు.. మరోవైపు పల్లెల్లో నివసించే కుటుంబాలు సైతం అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో మనజిల్లాకు ఈ అంత్యోదయ మిషన్ పథకం మంజూరైంది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అమలు కానుంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మాజీ మంత్రి వెంకయ్యనాయుడు సొంత జిల్లాపై ఉన్న శ్రద్ధతో ఈ పథకంలో మనజిల్లా పేరును కూడా చేర్చారు. ఈ నూతన పథకానికి సంబంధించి మొత్తం 231 గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారు.

- అక్టోబరు నుంచి అంత్యోదయ షురూ!
- గాంధీజయంతి రోజున పురుడు
- చురుగ్గా అధికారుల సన్నాహాలు
- జిల్లాలో 231 గ్రామాల ఎంపిక



ఇంటింటా చెత్తసేకరణకు సిద్ధమవుతున్న బృందాలు

న్యూస్‌టుడే, జిల్లా పరిషత్తు (నెల్లూరు)

మిషన్ అంత్యోదయ పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్నాయి. 2019 అక్టోబరు 2వ తేదీ 150వ మహాత్మాగాంధీ జయంతి ఉత్సవాలను లక్ష్యంగా ఎంచుకుని ఈ పథకం ముందుకు సాగుతుంది. ప్రధానంగా దారిద్ర్య రహిత గ్రామ పంచాయతీలుగా పలు గ్రామాలను తీర్చిదిద్దాలని ఈ పథకం యొక్క లక్ష్యం. దేశవ్యాప్తంగా కోటి కుటుంబాలను.. 50వేల గ్రామాలను అన్ని కోణాల నుంచి దారిద్ర్యరేఖ నిర్మూలన దిశగా అభివృద్ధి చేయడమే ఈ పథకం యొక్క లక్ష్యం. అందులో భాగంగా ఈ పథకంలో మనరాష్ట్రానికి సంబంధించి 2,584 గ్రామపంచాయతీలను ఎంపిక చేశారు. ఇందులో మన పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు సంబంధించి 231 గ్రామాలను ఎంపిక చేశారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియ తక్షణం మొదలు పెట్టమని జిల్లా కలెక్టర్‌కు కూడా ఆదేశాలందాయి. జిల్లా పంచాయతీ కార్యాలయం ద్వారా ఈ పథకానికి సంబంధించిన నివేదిక అధికారులు కలెక్టర్ ముందు ఉంచారు. దీంతో ఈ ప్రక్రియ ప్రారంభమైంది.

అవార్డు పొందిన పంచాయతీలకు అవకాశం

అంత్యోదయ మిషన్‌లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి ఏదోక విధమైన అవార్డులను పొందిన గ్రామ పంచాయతీలకు, అలాగే వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల విషయంలో గుర్తింపు పొందిన గ్రామ పంచాయతీలను ఎంపిక చేయనున్నారు. ఉదాహరణకు వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావడం, సంపూర్ణ పారిశుద్ధ్యం, పూర్తిస్థాయిలో నీటిసరఫరా, శాంతి యుత పంచాయతీలు, అత్యుత్తమ ప్రగతి సాధించే విషయంలో ముందున్న పంచాయతీలు ఇలా 14 రకాల అంశాలను దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని 231 గ్రామాలను ఈ పథకం పరిధిలోకి తీసుకుని వస్తారు. ఇందుకు సంబంధించిన ఎంపిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వేగంగా పూర్తి చేయాల్సి ఉంది.

రెండు అంశాల్లో విభజన

పథకంలో ప్రధానంగా ఎంపిక చేసిన ప్రతి గ్రామాన్ని రెండు రకాలుగా విభజిస్తారు. ఒకటి భూమి, కుటుంబ అభివృద్ధి, రెండు గ్రామాభివృద్ధి ఇలా రెండు కోణాల్లో ఆయా గ్రామాలను అభివృద్ధి చేస్తారు. అందులో ప్రతి కుటుంబంలో కనీసం రూ.10 వేలు ఆదాయం ఉండేవిధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతారు. ఇందుకు వివిధ కోణాలలో శిక్షణ, నైపుణ్యం దగ్గర నుంచి బ్యాంకు లింకేజీ రుణాల వరకు ఆ కుటుంబాలకు ఉపాధి చూపించి అభివృద్ధి చేసేవిధంగా లక్ష్యాలను నిర్దేశిస్తారు. గ్రామ అభివృద్ధిలో మంచినీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, గ్రామ ఆర్థిక అభివృద్ధి, పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, స్త్రీ శిశు సంక్షేమం పరిశ్రమలు ఇలా అన్ని కోణాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేస్తారు.

మండల కమిటీల ఏర్పాటు

మిషన్ అంత్యోదయ పథకం అమలు కోసం మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి మండల కమిటీలో మండల స్థాయిలో ఎంపీడీవో కన్వీనర్‌గా ఉంటారు. ఆయనతోపాటు గ్రామ విస్తరణాధికారి, వ్యవసాయ అధికారి, ఉద్యానవన అధికారి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, ట్రాన్స్‌కో శాఖలకు సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీర్లు డీఆర్‌డీఏ ద్వారా ఏపీఎం, డ్వామా ద్వారా ఏపీవో, మత్స్య అభివృద్ధి శాఖ అధికారి, స్థానిక పీహెచ్‌సీ డాక్టర్, ఎంఈవో మహిళా శిశుసంక్షేమ శాఖ నుంచి సీడీపీవో., మండల పశుసంవర్ధక శాఖ అధికారి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇలా 15 మంది ఈ మండల కమిటీలో సభ్యులుగా నియమించబోతున్నారు. ఇలా మిషన్ అంత్యోదయ పథకంలో అన్ని ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ ప్రత్యేక గ్రామ అభివృద్ధి ప్రణాళికను తయారుచేసుకుని గ్రామాల వారీగా పథకాల అమలుతీరుపై ప్రత్యేక దృష్టి పెడతారు.

అవును.. కొత్త పథకం వస్తోంది

– డీపీవో, శ్రీహరి



మన జిల్లాకు మిషన్ అంత్యోదయ పథకం మంజూరు అయింది. ఇందుకు సంబంధించి కమిటీల ఏర్పాటు ప్రక్రియ కూడా పూర్తి చేస్తున్నాం. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఈ పథకం అక్టోబరు నుంచి ప్రారంభం కానుంది. పల్లెసీమల అభివృద్ధికి ఈ పథకం ఓ చక్కటి వారధిలాంటిది.



పంచాయతీ సమాచారం కంప్యూటరీకరణ చేస్తున్న దృశ్యం



ధర్నా చేస్తున్న బ్యాంకు యూనియన్ నాయకులు

స్తంభించిన బ్యాంకు లావాదేవీలు

- ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలను ప్రభుత్వం నిలిపివేయాలి
- యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ డిమాండ్

స్టోన్‌హౌస్ పేట, న్యూస్‌టుడే: బ్యాంకు యూనియన్లు ఇచ్చిన సమ్మె పిలుపుతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో దాదాపుగా లావాదేవీల స్తంభించాయి. ఎస్బీఐ, ఆంధ్రాబ్యాంక్, తదితర ప్రభుత్వ, గ్రామీణ ప్రాంతీయ బ్యాంకులతో పాటు, ప్రవేటు రంగానికి చెందిన పాతతరం బ్యాంకులకు సంబంధించిన ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. దీంతో జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన 340 శాఖల కార్యాలయాలు మూతపడ్డాయి. నెల్లూరు నగరంలోని ఆంధ్రాబ్యాంక్ ప్రధాన శాఖ కార్యాలయం వద్ద బ్యాంకు ఉద్యోగుల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భముగా ఏఐబీఈఏ జిల్లా కార్యదర్శి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలను ఉద్యోగులు తిప్పికొట్టాలన్నారు. ఉద్దేశపూర్వకంగా రూ. కోట్లలో రుణాలను తీసుకుని ఎగగొట్టిన బడాకార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు 200 వరకు ఉంటాయన్నారు. వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్‌సిబిసి ప్రాంతీయ కార్యదర్శి టి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. బ్యాంకులలో అపరిష్కృతంగా ఉన్న వర్క్‌మెన్ డైరక్టర్ల నియామకాలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరారు. ఏఐబీవోసీ సిండికేట్ బ్యాంక్ కార్యదర్శి కుమార్‌రాజు మాట్లాడుతూ.. బ్యాంకుల్లో పనిచేసే అధికారులపై మితిమీరిన పనిఒత్తిడిని తగ్గించాలన్నారు. 11వ వేతన సవరణను త్వరితగతిన పూర్తి చేసి, బ్యాకు ఉద్యోగులకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలని, బ్యాంక్ బోర్డు బ్యూరోను తక్షణమే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రఘురామ్‌కుమార్, భాస్కర్, రామ్మోహన్, భాస్కర్‌రెడ్డి, ఆనందరామ్ సింగ్, నాగభూషణం, సుబ్రమణ్యం, జి. వెంకటేశ్వర్లు, సుమన్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అంకయ్య, సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి మెహన్‌రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

● సమ్మెలో భాగంగా నగరంలోని బృందావనం ప్రాంతంలో ఆంధ్రాబ్యాంకు ప్రధాన శాఖ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాతో ఆప్రాంతమంతా ఉద్యోగు సంఘాల నాయకులు, సభ్యులతో కిటకిటలాడింది. దీంతో ఆమార్గంలో కొంత సేపు వాహనరాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

రేపు న్యాయవాదులు విధుల బహిష్కరణ

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 13జిల్లాల న్యాయవాద జేఏసీ పిలుపు మేరకు నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న గురువారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.ఫణిరత్నం, ఆర్. రోజారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం హైకోర్టు ప్రవేశపెట్టిన సర్క్యులర్.. న్యాయవాదులపై ఒత్తిడిని పెంచే విధంగా ఉన్నందున దానిలో సడలింపులు చేయాలని కోరుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కోర్టు విధుల బహిష్కరణకు న్యాయమూర్తులు, న్యాయవాదులు సహకారం అందించాల్సిందిగా కోరారు.

ఉపకార వేతనాలకు గడువు ముగింపు 31న

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: 2017-18 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం మైనార్టీ విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలకు ఈ నెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ కార్పొరేషన్ ఈడీ కె.నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలకు ఒకటి నుంచి పది తరగతుల విద్యార్థులు, పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలకు ఇంటర్మీడియట్ ఆపై కోర్సులకు, మెరిట్ కమ్ మీన్ బేస్డ్ ఉపకార వేతనాలకు వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తును www.scholarships.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకుని హార్డుకాపీలను ఆయా పాఠశాలలో, కళాశాలలో ధ్రువీకరణ పత్రాలు జత చేసి సమర్పించాలన్నారు.

లైసెన్సు లేకుండా ఆక్వా సాగు చేయడం నేరం

జిల్లా పరిపాలనాధికారి ముత్యాలరాజు ఆదేశం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: లైసెన్సులు లేకుండా ఆక్వా సాగు చేయడం నేరమని, జిల్లా వ్యాప్తంగా పరిశీలించి లైసెన్సులు లేకుండా ఆక్వా సాగుచేస్తున్న వారికి నోటీసులు జారీ చేసి లైసెన్సులు పొందేలా చర్యలు తీసుకుకోవాలని జిల్లా పరిపాలనాధికారి రేవు ముత్యాలరాజు మత్స్యశాఖాధికారులకు ఆదేశించారు. ఈవిషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం సహించేదిలేదని హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబరులో మత్స్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆక్వా రైతుల రిజిస్ట్రేషన్ విషయంలో విధిగా సంబంధిత శాఖ ద్వారా పొందిన విద్యుత్ బిల్లుల ఆధారంగా రిజిస్ట్రేషన్ నమోదు చేయాలని కోరారు. బ్యాన్‌రిలీఫ్, లావాదేవీలు జరపని బ్యాంకు ఖాతాల విషయంలో తిరిగి లావాదేవీలు జరిపేలా ఎలాంటి చర్యలు తీసుకున్నారు, లబ్ధిదారులకు నిర్ణీత సమయంలో ఖాతాల్లో జమ అవుతుందా, లేదా తదితర విషయాలపైనా ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీపీఎస్ సదుపాయం ఎన్ని చెరువులకు ఏర్పాటు చేశారో ఆరా తీయడంతోపాటు అన్ని చెరువులకు జీపీఎస్ చేయాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా చేపట్టిన పనులలో మెటీరియల్ కాంపోనెంట్, వేజ్ కాంపోనెంట్ వివరాలు తెలుసుకున్నారు. జువ్వలదిన్నెలో ఏర్పాటుచేయనున్న ఫిషింగ్ హార్బర్, 52వ వార్డులో ఏర్పాటు చేయనున్న ఫిష్ మార్కెట్ పనులపైనా ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ సాల్మన్‌రాజు, సహాయ సంచాలకులు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మత్స్యశాఖాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టరు

కావలి

టాస్క్‌ఫోర్స్ కమిటీ పరిశీలన

మద్దూరుపాడు(కావలి), న్యూస్‌టుడే: పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలో ఉన్న మద్దూరుపాడులో పురపాలక సంఘం శానిటరీ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు మంగళవారం పర్యటించారు. మద్దూరుపాడులోని అరుందతిపాలెంలో స్థానికులను వివరాలు కోరగా చెత్తవేసేందుకు డస్ట్‌బిన్‌లు ఏర్పాటుచేయాలని, తాగునీటి బావులను మెరుగుపరచాలని కోరారు.

భోజన పథకం తీరుపై టీఎన్ఎస్ఎఫ్ తనిఖీ

విశ్వనాథరావుపేట(బిట్రగుంట), న్యూస్‌టుడే: మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయతీలోని జిల్లా పరిషత్ బాల, బాలికల ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తీరును మంగళవారం మండల టీఎన్ఎస్ఎఫ్ బృందం పరిశీలించింది. భోజనం చేసే సమయంలో ఈసంఘం మండల అధ్యక్షులు పొట్టేళ్ల హరిబాబు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, సభ్యులు మోహన్‌కుమార్, కె.వంశీ, రఫీలతో కూడిన బృందం వెళ్లింది. మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమార్కుల పాగా

రొయ్యల కుంటల ఏర్పాటు ● కలుషిత కోరల్లో స్వాంపు వాగు

అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణను గాలికొదిలేశారు. అక్రమార్కులతో కలసి జేబులు నింపుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతున్నాయి. ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ పాగా వేస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లో భవనాలు నిర్మిస్తుంటే తీరంలో రొయ్యలు సాగు చేస్తున్నారు. ప్రభుత్వ భూములపై కోట్లకు పడగలెత్తుతున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. వీరి కారణంగా పంట భూములు నిరుపయోగంగా మారుతున్నాయి. అన్నదాతలు భారీగా నష్టపోతున్నారు. ఇదీ మండలంలోని తీర గ్రామాల్లో రొయ్యల కుంటలు ఏర్పాటుచేస్తున్న అక్రమార్కుల తీరు.

అల్లూరు, న్యూస్‌టుడే

వృథా నీటి ద్వారా పంటలు సాగు చేసే రైతాంగానికి అక్రమార్కుల పనులతో కంటి మీద కునుకు లేకుండా పోతోంది. అక్రమార్కుల చేష్టల కారణంగా దాదాపు రెండు వేల ఎకరాలు పంటల సాగుకు పనికి రాకుండా ఉప్పు భూములుగా మారే ముప్పు ఏర్పడింది. వీరు చేస్తున్న రొయ్యల కుంటల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నామని రెండు నెలలుగా అధికారుల చుట్టూ రైతులు తిరుగుతున్నారు. కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేస్తున్నారే కానీ చర్యలు తీసుకోవడం లేదు. దిగువ స్థాయి అధికారి అక్కడికి పోవడం వెనక్కు రావడం అక్రమార్కుల రొయ్యల చెరువుల పనులు కొనసాగిస్తున్నారు. ఇటీవల ఓ రైతు రొయ్యల కుంటలతో జరుగుతున్న నష్టాలను చూడాలని రెవెన్యూ అధికారికి మొర పెట్టుకున్నారు. ఆప్రాంతానికి వెళ్లేందుకు కారు కూడా ఏర్పాటుచేశారు. ఆయన అలా వెళ్లి చూసి వచ్చారే కానీ చర్యలు తీసుకోలేదు సరికదా తనకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించారు. మండలంలోని అల్లూరుపేట రెవెన్యూ పరిధిలోని ఉడ్‌హౌస్‌పేట వద్ద స్వాంపు వాగు పక్కన ప్రభుత్వ భూములను ఎక్కువగా సాగు చేసి రొయ్యల కుంటలు ఏర్పాటుచేశారు.

● స్వాంపు వాగుకు పడమర వైపు సి.జె.ఎస్.ఎఫ్.ఎస్. భూములు గతంలో పేదలకు పంపిణీ చేశారు. నిబంధనల ప్రకారం ఈ భూములను అమ్మకూడదు. రొయ్యల చెరువులుగా మార్పు చేయడం నిషేధం. ఉల్లంఘించిన వారి పట్టా రద్దు చేసి అర్హులైన వారికి అందిస్తారు. గతంలో కొంత మంది రొయ్యల చెరువులకు



రొయ్యల గుంటలు



రొయ్యల గుంటల పనులు చేస్తున్న యంత్రం

ఇవ్వడంతో సుమారు 26 ఎకరాల భూమిని కొత్త లబ్ధిదారులకు ఇచ్చారు. ఈ ఘటన 2007లో జరిగింది.

● మండలంలోని ఉడ్‌హౌస్‌పేట సమీపంలోని స్వాంపు వాగు పడమర వైపు సుమారు 100 ఎకరాల్లో ఐదు యంత్రాలతో రొయ్యల చెరువుల పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ పనులతో పాటు రొయ్యల చెరువులకు ఉప్పు నీరు తరలించేందుకు పదుల సంఖ్యలో బోర్లు కూడా వేస్తున్నారు. ఈ బోర్లలో ఉప్పు నీటి శాతం దాదాపు 25 నుంచి 30 వరకు ఉంటుంది.

● నిబంధనల ప్రకారం రొయ్యల చెరువులు చేసుకోనేందుకు అవసరమైన అనుమతులు అవసరం. ఇందులో రెవెన్యూ శాఖ అనుమతితోపాటు వాల్టా చట్టంలో నిబంధనలు పాటించాల్సి ఉంది. సాగునీటి వనరులు కలుషితం కాకుండా ఉండే విధంగా చర్యలు



వాగుకు రైతులు వేసుకున్న మోటార్లు

తీసుకోవాల్సి ఉంది. మత్స్య శాఖ అనుమతులు కూడా తీసుకోవాల్సి ఉంది. అయితే ఇవేవీ లేకుండానే చెరువులు ఏర్పాటుచేస్తున్నారు. రామన్న చెరువు నుంచి వృథా నీరు స్వాంపు వాగుకు వెళుతోంది. రొయ్యల చెరువుల కారణంగా స్వాంపు వాగు నీరు కలుషిత అయ్యే ప్రమాదం ఉంది. ప్రభుత్వ భూముల్లో రొయ్యల కుంటలు సాగు చేయకూడదు. ఒకవేళ చేస్తే ప్రస్తుత పట్టాదారుడి పేరు రద్దు చేసి కొత్త పట్టాదారుడికి ఇవ్వాల్సి ఉంది.

● రెండు నెలలుగా రొయ్యల చెరువుల పనులు అయిదు యంత్రాలతో చేస్తున్నారు. ఈ విషయం రెవెన్యూ అధికారుల దృష్టికి సమీప రైతులు తీసుకెళ్లారు. ఇప్పటివరకు అరకొర సూచనలు తప్ప కఠిన చర్యలు తీసుకోలేదు. ఆక్రమణదారులు యథేచ్ఛగా పనులు చేసుకుపోతున్నారు. ఈ పనుల వెనుక బడా నాయకులు ఉన్నారని అందువల్లే రెవెన్యూ అధికారులు వెనుకాడుతున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి.

రైతులకు రొయ్యల చెరువుల సాగు కోసం ఉప్పు నీటిని ఎక్కువగా వినియోగిస్తారు. సుమారు 25 నుంచి 30 శాతం వరకు ఉంటుంది. వారం రోజులకు ఒకసారి ఉప్పు నీటిని స్వాంపు వాగులోకి వదులుతారు. దీంతో వాగులో నీరు కలుషితంగా మారి ఉప్పులుగా మారతాయి. స్వాంపు వాగుకు తూర్పువైపు దాదాపు రెండు వేల ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తుంటారు. ఈ పొలాల రైతులు స్వాంపు వాగుకు వచ్చే రామన్న చెరువు వృథా నీటిని యంత్రాల ద్వారా తరలిస్తుంటారు. చెరువుల్లో ఉప్పు నీరు వాగులోకి రావడంతో ఉప్పుగా మారుతోంది. ఈ నీటిని వరిసాగుకు ఉపయోగిస్తే పొలాలు ఉప్పు పొలాలుగా మారే ప్రమాదం ఉంది. ఒకసారి ఉప్పు నీరు పొలాల్లో ప్రవహిస్తే వరిసాగుకు ప్రతికూలంగా మారుతోంది. పొలాల్లో ఎటువంటి మొక్కలు వచ్చేందుకు వీలుకాదని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. ఉడ్‌హౌస్‌పేట నుంచి స్వాంపు పరీవాహక ప్రాంతాల్లో దాదాపు రెండు వేల ఎకరాలు సాగులో ఉంది. ఈ పొలాల ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు వెయ్యి కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఇందులో ఎక్కువగా ఎకరా రైతులు ఉన్నారు.

అధికారులు స్పందించటం లేదు: కృష్ణారెడ్డి



రొయ్యల చెరువుల సాగు గురించి రెండు నెలల నుంచి అధికారుల దృష్టికి తీసుకెళుతున్నా స్పందించడం లేదు. ఈ విధంగా రొయ్యల చెరువులు సాగు చేస్తే మా పొలాల సాగు చేయలేం. పొలాల సాగు లేకుంటే మా పరిస్థితి ఏమిటనేది అర్థం కావడం లేదు. దాదాపు వంద ఎకరాల్లో రొయ్యల సాగుకు పనులు జరుగుతున్నాయి.

వాగు స్థలం ఆక్రమణ

స్వాంపు వాగుకు సంబంధించిన స్థలం ఆక్రమణలకు గురైంది. భవిష్యత్తులో ఈ ప్రాంతం ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. వాగుకు సంబంధించిన కట్టలు కరిగిపోయాయి.

గతంలో రద్దు చేశారు – శ్రీనివాసులు



గతంలో ఈ ప్రాంతంలో తెలియక రొయ్యల సాగుకు భూములు ఇచ్చారు. అధికారులు పట్టాలను రద్దు చేసి వేరే వారికి ఇచ్చారు. ఇప్పుడు ఈ నిబంధనలు ఎందుకు అమలు చేయడం లేదు. మా పొలాలు ఉప్పు భూములుగా మార్చి రొయ్యల సాగుదారులకు లబ్ధి చేకూర్చటం న్యాయం కాదు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

–హమీద్, ఇన్‌ఛార్జి తహసీల్దారు

రొయ్యల చెరువులు ఏర్పాటుచేస్తున్నారని మా దృష్టికి వచ్చింది. గ్రామ రెవెన్యూ అధికారిని అక్కడికి పంపి పనులు నిలిపివేయమని చెప్పాం.

ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు ప్రకటనపై హర్షం

క్రిష్టియన్(కావలి), న్యూస్‌టుడే: ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం అభినందనీయమని కావలి డివిజనల్ ఆర్ఎంపీడబ్ల్యూఏ అధ్యక్షుడు తెలికేపల్లి శేషయ్య పేర్కొన్నారు. పట్టణంలోని క్రిస్టియన్‌పేటలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వైద్యసేవలు అందని పరిస్థితుల్లో స్థానికంగానే ఉంటూ తక్కువ ఖర్చుకే ఆర్ఎంపీ, పీఎంపీలు వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. తమకు ప్రభుత్వ గుర్తింపుతో పాటు ఆరునెలలు శిక్షణ, మూడు నెలలు 108, 104లో గాని సేవలు మరో మూడు నెలలు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించాల్సి ఉంటుందని తెలిపారు. తాము 40 సంవత్సరాలుగా ప్రభుత్వ గుర్తింపు కోసం కోరుతున్నామని తమ కోరికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంపీడబ్ల్యూఏ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఆర్ఎంపీలు రఫీ, నారాయణ, ప్రవీణ్ కుమార్, శ్రవణాచార్యులు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

పవిత్రంగా జరుపుకోవాలి

బిట్రగుంట, న్యూస్‌టుడే: వినాయకచవితి పర్వదినాన్ని పవిత్రంగా జరుపుకోవాలని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని బిట్రగుంట ఎస్సై నాగభూషణం హెచ్చరించారు. మంగళవారం బిట్రగుంట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని విగ్రహాలు ఏర్పాటు చేసుకోదలిచినవారు ముందుగా పోలీసులు అనుమతి పొందాలని చెప్పారు. ప్రధానంగా ట్రాఫిక్, స్థల వివాదాలు ఇతరత్ర సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి విగ్రహాల వద్ద ఉన్నా, ఏదైనా భక్తులకు ఆటంకం కలిగించినా 9440796338 , 08626 246233 నంబర్లకు తెలియజేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే తేదీ, నిమజ్జనం చేసే తేదీ ఊరేగింపుల వివరాలు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని చెప్పారు. సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై నాగభూషణం

బ్యాంకు ఉద్యోగుల ధర్నా

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోనా కోర్టు దగ్గరనున్న ఎస్‌బీఐ బ్యాంకు వద్ద కావలి యూనైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకింగ్ ఎంప్లాయీస్ (యూఎఫ్‌బీయూ) ఆధ్వర్యంలో మంగళవారం అన్ని బ్యాంకుల ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూఎఫ్‌బీయూ కె.హరినారపరెడ్డి మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణతో పాటు విలీనం చేయడం, నష్టాల్లో ఉన్న శాఖలను మూసివేయడం, నిరర్థక ఆస్తుల రైటాఫ్‌ను వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగులంతా ధర్నా దిగామని తెలిపారు. బ్యాంక్స్ బోర్డు బ్యూరోని ప్రభుత్వం రద్దుచేయాలని, మొండి బకాయి వసూళ్లకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలు బ్యాంకుల ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.



ఎస్‌బీఐ ప్రధాన బ్యాంకు వద్ద ధర్నా చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

అమరాకు సన్మానం

కావలి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వస్త్ర వ్యాపారి అమరా వెంకట సుబ్బారావు జాతీయ టెక్స్‌టైల్స్ ట్రేడ్ సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పుర అధికారులు, సిబ్బంది మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం ఆర్ఐ సుబ్బారావు మాట్లాడుతూ అమరా వెంకట సుబ్బారావు వస్త్ర వ్యాపారుల సమస్యలను పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషిస్తూ వస్త్ర వ్యాపారులకు అండగా ఉండడంతోనే ఈ పదవి దక్కిందన్నారు. అప్పట్లో వస్త్రాలపై వ్యాట్ రద్దుకు చురుకైన పాత్ర పోషించారన్నారు. అలాగే ఇటీవల వస్త్రాలపై జీఎస్టీని మినహాయించాలని పలుమార్లు కేంద్ర, రాష్ట్ర మంత్రులను కలుసుకుని వస్త్ర వ్యాపారుల సమస్యలను అమరా వివరించారన్నారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు లక్ష్మణ్, యుగంధర్, పి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రఘురామిరెడ్డి, మహేష్, బాలకృష్ణ, కృష్ణ, తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షులు వేదగిరిగుప్తా, నాయకులు సన్నిబోయిన నారాయణ, రవ్వా సుబ్బారావు, ఖమర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



కావలి

మానస : ఫిదా

లత : ఆనందోబ్రహ్మ

స్రవంతి : జయ జానకి నాయక

వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

తడకలూరు(దగదర్తి), న్యూస్‌టుడే: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సర్పంచి శ్రీహరి కోరారు. ఆయన తడకలూరులోని గిరిజన కాలనీలో మంగళవారం జరిగిన సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారున. ఈసందర్భంగా కాలనీలో రెండు రోజులుగా వైద్యబృందాలు వ్యాధులపై గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కాలనీలో చెత్త లేకుండా చూడాలన్నారు. పలువురికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. గిరిజనులు కాలువలు, కుంటలోని నీరు తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కాలువలు, కుంటల్లో అపరిశుభ్రమైన నీరు తాగడంతో వ్యాధులు ప్రబలే అవకాశాలున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సీహెచ్ఓ మోహన్‌రావు, ఆరోగ్య సిబ్బంది రవీంద్ర, హైమావతి ,ఆశ వర్కర్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సర్పంచి, వైద్య సిబ్బంది

కావలి

సిబ్బంది కొరతతో పనులకు ఆటంకం

అల్లూరు, న్యూస్‌టుడే: మండల తహసీల్దారు కార్యాలయంలో సిబ్బంది కొరతతో పనులకు ఆటంకం కలుగుతోంది. కార్యాలయంలో తహసీల్దారు లేకపోవడంతోడిప్యూటి తహసీల్దారుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో అదనపు పనులు ఎక్కువ అయ్యాయి. ఇద్దరు ఆర్.ఐ.లు ఉండాల్సి ఉండగా ఒకరు మాత్రమే ఉన్నారు. మరొకరు డిప్యుటేషన్ మీద బయటకు వెళ్లారు. అడంగళ్ పరిశీలనలతో గ్రామ రెవెన్యూ అధికారులు హడావుడిగా ఉన్నారు. కార్యాలయంలో పని వత్తిడితో ప్రజలకు సకాలంలో పనులు చేయటం కష్టంగా మారింది.

స్వచ్ఛభారత్‌పై వ్యాస రచన పోటీలు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని పాతవూరు పుర ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్లకు 'స్వచ్ఛభారత్ కొరకు నేనేమి చేయాలి' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలో పాల్గొన్న వారిలో ప్రతిభచూపిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మతులసి, ఎన్‌సీసీ ఆఫీసర్ మస్తాన్‌వలి, ఆర్మీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ముందుచూపుతో ఫలితం!



రోడ్డుకు మధ్యలో మొక్క నాటేందుకు తవ్విన గొయ్యి

న్యూస్‌టుడే, బోగోలు, వీఎన్‌ఆర్‌పేట(బిట్రగుంట)

పచ్చదనం ప్రోత్సాహం మంచిదే. తరతరాలకు ఉపయోగపడేలా చేపడితే మహోన్నతమే అవుతుంది. సరైన ఆలోచనలతో చేపట్టకపోతే లక్ష్యమే దెబ్బతింటుంది. ఇది ఏ కోవకు చెందినదో ప్రాథమికంగా ఆలోచించి మంచి నిర్ణయాలు తీసుకుంటే భావితరాలకు మేలు చేసిన వారవుతాం. బోగోలు పంచాయతీ కప్పరాళ్లతిప్ప-విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట మధ్య రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ర.భ రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం సత్ఫలితాలిచ్చే సూచనలు కనిపించడం లేదు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో రోడ్డు అంచుల్లోనే మొక్కలు నాటేందుకు గుంతలు తీశారు. అయితే ఈగుంతలు రోడ్డుకి దక్షిణం కొన్ని చోట్ల కరెంట్ తీగల కిందే ఉండడం గమనార్హం. రోడ్డు అంచుకు కనీసం రెండు మీటర్ల దూరంలోనైనా వేస్తే ప్రయోజనం ఉంటుంది. రెండు అడుగుల దూరంలోనే మొక్కలు నాటాలని గొయ్యిలు తీశారు. ఇక్కడ మొక్కలు నాటితే ఇవి పెరిగి చెట్లుగా మారితే అదుపుతప్పిన వాహనాలు, ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకునేందుకు రోడ్డు దిగితే ఘోర ప్రమాదాలను చవి చూడక తప్పదని అనుభవజ్ఞులు పేర్కొంటున్నారు. కరెంట్ తీగల కింద అయితే పెరిగితే వాటికి అడ్డుగా ఉన్నాయని తొలగిస్తున్నారు. దీంతో వీటిపై చేసిన ఖర్చు బూడిదపాలవుతోంది. ఎనిమిదేళ్ల కిందట ఎంతో ముందుచూపుతో బీద మస్తాన్‌రావు ఛారిటబుల్ ట్రస్టు అధినేత బీద మస్తాన్‌రావు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటిస్తే చెట్లుగా మారాయి. నేడు రెండు వరుసుల రోడ్డుగా విస్తరణ చేసినా నాడు ముందుచూపుతో అధికారుల సలహాతో మొక్కలు నాటారు. దీంతో వాటిని తొలగించాల్సిన



విద్యుత్తు తీగల కింద తీసిన గోతులు

మొక్కల నాటడంలో నిర్లక్ష్యం



ఇక్కడ మొక్క చెట్టుగా మారితే ప్రమాదం జరగదా?

అవసరం లేకుండా పోయింది. భావితరాల మేలుకు దోహదపడేలా ఉన్నాయి. అదే దిశగా ఆలోచించి మొక్కలు నాటితే ఎంతో ప్రయోజనాత్మకంగా ఉంటుంది. సంబంధిత ర.భ అధికారులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు సమష్టిగా పరిశీలించి భవిష్యతులో నాటిన మొక్కల నుంచి ప్రమాదాలు ఎదురుకాకుండా ప్రయోజనాలు ఉండేలా ఆలోచించి మొక్కలు నాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ప్రసన్నుడి ఆలయ ముఖమండపంపై పెరుగుతున్న జువ్వి మొక్క..

మొక్కే కదా అనుకుంటే మానవుద్ది!

నేటి 'చిత్రం'

మండలంలోని బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట శ్రీప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయంపై పర్యవేక్షణ కరవైంది. దీంతో ఆలయంలో పరిస్థితులు అధ్వానంగా తయారవుతున్నాయి. మండపాలు వంటి ముఖ్యమైన ప్రాంతాల్లో చిన్నపాటి జువ్వి మొక్కలు, పిచ్చిమొక్కలు మొలిచాయి. వీటిని మొక్కలే కదా అని వదిలేస్తే పెరిగి పెద్దవవుతాయి. వేళ్లు చొచ్చుకుపోయి గోడలకు బీటలు వారే ప్రమాదం ఉంది. దశాబ్దాల నాటి ప్రసన్నుడి ఆలయాన్ని ఒకప్పుడు పట్టించుకునేవారు లేక అప్పట్లో ఆలయం దెబ్బతింది. జువ్వి, మర్రి మొక్కల కారణంగా గోడలు బీటలు వారాయి. 30 ఏళ్ల కిందట బీద సోదరులు మస్తాన్‌రావు, రవిచంద్ర, నాగినేని వెంకటేశ్వర్లు తదితరులు జీర్ణోద్ధరణ పనులు చేయించారు. అయితే మళ్లీ ఆలయాలను దెబ్బతీసే జువ్వి, మర్రి వంటి మొక్కలు మొలుస్తున్నాయి. వీటిని ప్రాథమిక దశలోనే తొలగించేందుకు చర్యలు చేపడితే కట్టడాలు చక్కగా ఉండే అవకాశం ఉంది. ఒక్క ప్రసన్నుడి ఆలయమే కాదు జిల్లా వ్యాప్తంగా ఉన్న పుణ్యక్షేత్రాలు, ఆలయాలను పరిశీలిస్తే కనిపించిన మొక్కలను ప్రాథమికంగానే తొలగిస్తే నష్టాన్ని అధిగమించవచ్చు.

న్యూస్‌టుడే, కొండబిట్రగుంట(బిట్రగుంట)

బీసీ కాలనీలో జ్వరాలు



వీధుల్లో చేరిన వర్షపునీరు

అల్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన అల్లూరులోని బీసీ కాలనీలో జ్వరాలు ప్రబలాయి. ఈ ప్రాంతంలో మురుగునీటి కాలువలు లేకపోవడంతో ఇంటి ముందే గుంతలు తీసుకొని అందులో మురుగునీరు వదులుతున్నారు. వీధులు సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు నిల్వ ఉంది. దీంతో దోమలు తీవ్రమయ్యాయి. దీంతో జ్వరాలు వస్తున్నాయని స్థానికులు అవేదన వ్యక్తం చేశారు. కాలనీలో పారిశుధ్యం మెరుగు కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతర్గత రోడ్లతో పాటు మురుగునీటి కాలువలు నిర్మించాలని కోరుతున్నారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలుకోరుతున్నారు.

మురుగునీరు బయటకు పోయే వసతి లేదు: రాజమ్మ



కాలనీలో మురుగునీటి కాలువలు లేవు. దీంతో మురుగునీరు బయటకు పోవడం లేదు. పారిశుధ్యం అధానంగా ఉంది. ఈ విషయం పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదు.


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాను : శ్యామ్



ఆరు రోజులుగా జ్వరంతో ఆసుపత్రి పాలయ్యాను. దాదాపు ఆరు వేల రూపాయిలు ఖర్చు పెట్టుకున్నాను. కాలనీలో పరిశుభ్రత లోపించడంతో దోమలు బాగా ఉన్నాయి. ఈ కారణంగా జ్వరాలు వస్తున్నాయి. కాలనీలో చాలా మంది జ్వరపీడితులు ఉన్నారు.

మార్పు చేయండి మహాప్రభో!

బిట్రగుంట, న్యూస్‌టుడే: రైల్వే శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో ఏఎస్‌ఎం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విపత్తుల నిర్వహణ బృంద అధికారులు, ప్రజా ప్రతినిధులు ఫోన్ నెంబర్ల పట్టికను పరిశీలిస్తే వీరు ఎంత బాగా పనిచేస్తున్నారో తెలుసుకోవచ్చు. ఇందులో నంబర్లన్నీ తప్పులతడకే. కావలి ఆర్డీవో ఫోన్ నెంబర్ 9849904054 అయితే 9549904054 అని తప్పుగా ఉంది. కావలి డీఎస్పీ 9440796333 అయితే 9440796338 గా ఉంది. బిట్రగుంట ఎస్సై నంబర్ 9440796338గా ఉండాల్సి ఉండగా 9440796335గా ఉంది. కావలి సీఐ 9440796334కు బదులు 9440796337గా ఉంది. ఇంకా పలు తప్పిదాలు బోర్డులో ఉన్నాయి. విపత్తుల సమయంలో వీరిని సంప్రదించాలని ఈ నంబర్లకు పనిచేస్తే అవి ఎవరికో వెళుతున్నాయి. దీంతో ఈనంబర్లకు ప్రయాణికులు సమాచారం ఇవ్వడం మానుకున్నారు. తక్షణమే రైల్వే అధికారులు బోర్డును పరిశీలించి అధికారులు, ప్రజాప్రతినిధులు ఫోన్ నంబర్లు ఉపయోగంలో ఉండేవి నమోదు చేస్తే లక్ష్యం నెరవేరుతుందని ప్రయాణికులు సూచిస్తున్నారు.



తప్పుల తడకగా విపత్తుల నిర్వహణ అధికారుల ఫోన్ నంబర్లు

ఉచిత దైవ దర్శనం ప్రారంభం

కలుగోళమ్మపేట(కావలి పట్టణం), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ప్రవేశపెట్టిన దివ్యదర్శనం ఉచిత బస్సు తీర్థయాత్రను కావలి పట్టణంలోని కలుగోళమ్మ ఆలయం నుంచి మంగళవారం జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వేగూరి రవీంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా ఆలయాల దివ్యదర్శనం కల్పించే ఉద్దేశంతో ఈకార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ బస్సులో వెళ్లే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. మండల తహశీల్దారు కృష్ణారావు మాట్లాడుతూ కావలి నుంచి రెండు బస్సుల్లో 150 మందికి దైవదర్శనం కల్పించామన్నారు. కావలి నుంచి బయలుదేరిన ఉచిత బస్సులో భక్తులు తిరుమల, ఒంటిమిట్ట, శ్రీశైలం, నర్రవాడ తదితర పుణ్యక్షేత్రాల్లో దైవదర్శనం చేసుకుంటారన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కె.వెంకట మురళీధర్, సురేంద్రరెడ్డి, కె.రమణారెడ్డి, సారంగపాణి, కె.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న రవీంద్రారెడ్డి, కృష్ణారావు

చెన్నూరులో ఉచిత వైద్యశిబిరం

చెన్నూరు(దగదర్తి),న్యూస్‌టుడే: మండలంలోని చెన్నూరులో మంగళవారం బీఎమ్మార్, మోడరన్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం జరిగింది. శిబిరాన్ని పెన్నార్ డెల్టా ఆయకట్టు ఉపాధ్యక్షులు సుబ్బానాయుడు ప్రారంభించారు. శిబిరంలో మోడరన్ కంటి వైద్యశాల డాక్టర్లు భార్గవ్, రజని రోగులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి బుజ్జమ్మ, సుమన్, బీఎమ్మార్ ట్రస్టు మేనేజర్ వేణుగోపాలరెడ్డి, సంస్థ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

జలదంకి, న్యూస్‌టుడే : మండల పరిధిలని చోడవరం గ్రామంలోని ఎర్రచెరువును నీరు చెట్టుకింద రూ.9.95 లక్షల నిధులతోనే చేసిన అభివృద్ధి పనులను మంగళవారం రిజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎస్.శ్రీకంఠనాథరెడ్డి అధికారులతో కలసి తనిఖీలు నిర్వహించారు. గతంలో ఈ చెరువును ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 5.87 లక్షల నిదులతో అభివృద్ధి పనులు చేశారు. ఉపాధిహామీ నిధులతో అభివృద్ధి చేసిన అభివృద్ధి పనులను ప్రస్తుతం నీరు చెట్టు నిధులతో పనులు చేస్తున్న గుత్తేదారుడు పైన మట్టితోలి తాను చేసినట్లు నిధులు దుర్వినియోగం చేస్తున్నారని గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో విజిలెన్స్ అధికారులు చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు. రిజనల్ విజిలెన్స్ డీఈ టి. దివాకర్, నీటిపారుదలశాఖ ఈఈ రాముడు, డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ చంద్రమౌళి, ఉపాధి హామీ ఈసీ సోపియాసుల్తాన తదితరులు పాల్గొన్నారు.

అశ్వ వాహనంపై వెంకయ్య స్వారీ

గొలగమూడి(వెంకటాచలం), న్యూస్‌టుడే: గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో అయిదో రోజు వెంకయ్య స్వామి అశ్వంపై స్వారీ చేశారు. ముందుగా వెంకయ్యస్వామి ప్రతిమను వైభవోత్సవ మండపంలో ఉంచి పూలు, బంగారు ఆభరాలతో అలంకరించి అశ్వవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవం ముందు కోలాటం, భజన, పండరిభజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవానికి నెల్లూరుకు చెందిన వేమూరు కిషోర్ కుమార్, అరుణలత, నావూరు



పండరి భజన వేస్తున్న చిన్నారులు

పల్లికి చెందిన గుదే శ్రీధర్, అరుణమ్మ ఉభయకర్తలుగా వ్యవహరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మంది కొలాటం కళాకారులకు చీరలు పంపిణీ చేశారు. ఆశ్రమ కార్యనిర్వహణా అధికారి పి.బాల సుబ్రహ్మణ్యం వస్త్రాలను కళాకారులకు అందజేశారు.

ఆరాధనోత్సవాల్లో ఈనాడు

ఆరాధనోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం పది గంటలకు సింహవాహన సేవ, రాత్రి తొమ్మిది గంటలకు గరుడవాహన సేవ నిర్వహించనున్నారు. ఉత్సవాలతోపాటు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.

గొలగమూడి(వెంకటాచలం) : వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలల్లో మంగళవారం రాత్రి నిర్వహించిన పెదశేషవా



అశ్వవాహనంపై వెంకయ్య స్వామి

హన సేవ కనులవిందుగా సాగింది. అధిక భక్తజనం నడుమ స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవానికి ముత్తుకూరుకు చెందిన ఈదూరు రామ్మోహన్ రెడ్డి, సుప్రియ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఉత్సవం సందర్భంగా నాట్య ప్రదర్శనలు, పౌరాణిక నాటకాలు ప్రదర్శించారు.

CLASSIFIEDS

EDUCATION

HOME TUTIONS

Home Tutions IIT, MAINS, Intermediateకి Mathamatics Home Tutiions చెప్పబడును. నెల్లూరు. Contact: 72869 09610

REAL ESTATE

PLOT FOR SALE

నెల్లూరు రైల్వే స్టేషన్‌కి కేవలం 7KM దూరంలో DTCP అప్రూవల్ లేఅవుట్‌లో ప్లాట్లు అమ్మబడును. లోను సౌకర్యం కలదు, అంకణం 35 వేలు. ✆ 91214 52347

JOBS

Required to Work at Medical Pharmacy and Agencies Experienced Preferable. ✆ 90003 91439, 79898 81566

ప్రముఖ టూవీలర్ షోరూం నెల్లూరు నందు పనిచేయుటకు Sales Executives (M) కావలెను. Q.ఇంటర్ / డిగ్రీ. జీతం: 6,000/- to 8,000/-. ✆ 95813 47555

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారు చేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73580 90036, 73973 21499.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెII 20 వేలు పైగా ఆII, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కంII, విజయవాడ. ✆ 88972 67259.

EDUCATION

COACHING CENTRES

NEET : Special Coaching by Corporate Lecturers for NEET, AIIMS, JIPMER: SUB: BOT, ZOO, PHY, CHE. SAI Coaching Center: ✆ 70135 61007

HEALTH CARE

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

HOME NEEDS

PEST CONTROL

హైదరాబాద్ పెస్ట్ కంట్రోల్ ISO సర్టిఫైడ్ & లైసెన్స్ కలిగిన ఏకైక సంస్థ చెదలు, బొద్దింకల శాశ్వత నివారణకు సంప్రదించండి. అభిరామ్ హోటల్ దగ్గర, నెల్లూరు. ✆ 0861-6457775, 90005 51888

MARRIAGE SERVICES

కళ్యాణమస్తు మ్యారేజ్ బ్యూరో, నెల్లూరు. యాదవ్ కులస్తుల 1వ, 2వ, లేట్ మ్యారేజ్ సంబంధాలకై సంప్రదించండి. ఫ్రీ రిజిస్ట్రేషన్, డేగా సునీల్‌కుమార్ యాదవ్. ✆ 99486 17156.

REAL ESTATE

FLAT FOR SALE

పొదలకూరు రోడ్డు తెలుగుగంగ క్వార్టర్స్ పక్కన "సాయి హోమ్స్" అపార్ట్‌మెంట్ నందు కేవలం ఒకేఒక్క 2BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నది. ✆ 90101 35296

PLOT FOR SALE

ఆత్మకూరు బస్టాండ్ నుండి 10 KMలో కొడవలూరు మంIIలో హైస్కూల్, ఇళ్ళప్రక్కనే ఇళ్లు నిర్మించుటకు అన్ని సౌకర్యాలతో ప్లాట్ కేII 2,50వేలు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో Bangkok Trip Free. ✆ 88868 88843

TO-LET

Rental 2 BHK, 1st Floor Flat 1C, Amrutha Estate Apartments, Opp: Veda Vyasa School, Magunta layout, Nellore. ✆ 90005 30307, 98857 22196

నెల్లూరు బాలాజీనగర్ అన్నపూర్ణ అపార్ట్‌మెంట్స్ దగ్గర 3 బెడ్‌రూమ్, ఫస్ట్‌ఫ్లోర్ హౌస్ బాడుగకు కలదు. సంప్రదించండి. ✆ 92482 10969

WANTED

అన్నా నీళ్ల వెంకన్న భోజనం 10/-. నెల్లూరు సెంటర్లలో అన్ని వసతులతో కూడిన Open ప్లేస్ గల రూం అద్దెకు కావలెను. (ఈ పథకం ప్రజా సంక్షేమం కోసం). ✆ 89781 48022

JOBS

Jobs: ITI/ Diploma/ B.Tech/ MBA/ MCA/ Any Degree. For Job. Contact. IAR Placement Cell: 9963341714

Work from Home. Online Computer Jobs. Just typing words. Earn 6000/- to 15500 PM. Daily payments. ✆ 91003 58988. (Nellore)

Required an Experienced Officer who is Qualified as per Factories Act-1948 Rules & Regulations frame there Under for One Leading Thermal Power Plant in SPSR Nellore. District Adequate Knowledge in Telugu as Mandatory Intrested Candidates May apply with in 7 Days along with details. Email: mcpuniv@yahoo.co.in

Wanted Lady Teachers to Teach Pre-Primary and Primary Classes for Details Contact. Cell No.77802 89565, 81063 30956

KASI Consultency Recruitment Executives (Field Work) Sal: 7,000/-. Qul: Inter, Contact: 95050 16789, 90101 77627

ప్రముఖ దినపత్రికలో ప్రకటన విభాగంలో నెల్లూరు నందు పనిచేయుటకు అసిస్టెంట్ సేల్స్‌మెన్స్ కావలెను. జీతం : 10,645/- TA+DA, మరియు ఇన్సెంటివ్ సదుపాయం కలదు. వివరాలకు : 80085 97602

నెల్లూరులోని స్నేహడెకార్స్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ మరియు సేల్స్‌గర్ల్స్ కావలెను. Qlf: Degree. ✆ 0861-2333326, 93936 01541.

మనుబోలు హైవే నందు గల భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. 8 గంII పని, జీతం : 9000/- ల వరకు ✆ 79892 36084

డాII పిట్టి ప్రసాద్ హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సులు కావలెను. 18-30 వయస్సు కలిగి ఉండాలి. ఆమని గార్డెన్స్, శాంతినగర్, ఆంజనేయస్వామి ఎదురువీధి. ✆ 98497 46048

ఫైనాన్స్ కంపెనీలలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7097123016, 7097723016.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రముఖ ఐస్‌క్రీమ్ కంపెనీ ఏజెన్సీ ఆటోనగర్, నెల్లూరు నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. నెల్లూరు లోకల్ అభ్యర్థులకు ప్రాధాన్యత. ✆ 88855 56591

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్‌వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

ఆడ వంటమనిషి & ఫార్చ్యూనర్ BMW ఆటోగేర్ కారు డ్రైవర్ కావలెను. కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లోనే ఉంటూ అన్ని రకాల టిఫిన్స్, వెజ్, నాన్‌వెజ్ వంటలు రుచికరంగా చేయగల ఆడ వంటమనిషి కావలెను. ఉచిత వసతి + ఆకర్షనీయమైన జీతం + మెడికల్ ఇన్సూరెన్స్ ఇవ్వబడును. ప్రతీ సంవత్సరం జీతం 2000/- పెంచబడును. సంప్ర: ✆ 99514 14512 / 98480 14512.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

ఫెయిత్ డాIIరమణి, 10th, 10th లోపు చదివిన అమ్మాయిలు ఫిజియో అసిస్టెంట్‌లుగా కావలెను. మధుర స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం, నెల్లూరు-1. ✆ 92464 65433

విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌నకు ఏరియాల వారీగా పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 91103 57220, 77949 15550.

స్కూల్ వ్యాన్‌కి అన్ని అర్హత కలిగిన డ్రైవర్, క్లీనర్ మరియు వంటమనిషి కావలెను. UNR స్కూల్ రామచంద్రాపురం, నవాబుపేట, నెల్లూరు. ✆ 99896 86189

కారు డ్రైవరు: మారుతి వ్యాను నడుపుటకు అనుభవం + బ్యాడ్జి గల కారు డ్రైవరు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. Contact: 99080 73099

ప్రముఖ Govt కంపెనీ నందు పార్ట్ / ఫుల్ టైం జాబ్స్ కలవు. వయస్సు: 24-65, Qlf: 10th to P.G. గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులకు ప్రాధాన్యత కలదు. Sal: 25K. సంప్రII ✆ 81215 79598, 94416 24762

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకారేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రైII లిమిటెడ్. ✆ 91779 42424.

వేదవిద్యాసాధనా పరిషత్‌వారిచే (1) కార్తీక పౌర్ణమి కాశీయాత్ర (2) నేపాల్‌యాత్ర (3) ఆగ్రా మథుర హరిద్వార్ మొII యోగ పూజ పితృయజ్ఞ సహితంగ. Ph: కాశీ: 97943 66569, 93941 42516.

దసరా సందర్భంగా షిర్డి, 5 జ్యోతిర్లింగాలు, 3 శక్తిపీఠాలు, పండరిపురం, భద్రాచలం, కళేశ్వరం, వరంగల్. తే: 20-9-17దిన, 9 రోజులు, టిక్కెట్టు 1కి. రూ. 9999/-. K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

ఏపీ సైకాలజిస్టుల సమాఖ్యలో సురేష్‌బాబు

నెల్లూరు (వైద్యం), న్యూస్‌టుడే : ఏపీ సైకాలజిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నెల్లూరుకు చెందిన ప్రముఖ సైకాలజిస్టు మేనేజ్‌మెంట్ ట్రైనర్ డాక్టర్ సురేష్ బాబు ఎంపికయ్యారు. ఈనెల 21న గుంటూరు బ్రాడీపేటలో జరిగిన ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవంలో ఈ మేరకు తనను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. గత పదిహేనేళ్లుగా సైకాలజీ రంగంలో అందిస్తున్న విశేష సేవలను గుర్తించి.. అధ్యక్షుడి బాధ్యతలను అప్పగించారన్నారు రాష్ట్ర శాఖలో జిల్లా నుంచి సైకాలజిస్టులు ఎన్వీ సుబ్బారావు, బీవీ సుబ్బయ్యలను నియమిస్తూ ఆ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రత్యూష సుబ్బారావు, బి.ఉమామహేశ్వరరావులు ఉత్తర్వులను జారీ చేసినట్లు పేర్కొన్నారు.



ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యంపై దాడులు అరికట్టాలి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలల యాజమానులపై విద్యార్థి సంఘాల ముసుగులో కొంత మంది అమానుష చర్యలకు పాల్పడుతూ దాడులకు దిగుతున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని అపస్మా అధ్యక్షుడు బి. మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఓ హోటల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(అపస్మా) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత కాలంగా విద్యార్థి సంఘాల పేరుతో కొంతమంతి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ విద్యాసంస్థల ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ అమానుష చర్యలకు నిరసనగా రాష్ట్ర అసోసియేషన్ పిలుపుమేరకు జిల్లా విద్యాసంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలలు మూసివేసి, నగరంలోని ఏబీఎం కాంపౌండ్ నుంచి గాంధీబొమ్మ, వీఆర్‌సీ సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించి తమ సమస్యలను జిల్లా కలెక్టర్, ఎస్పీలకు వినతి పత్రాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంవీ.సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్రామయ్య, నగరాధ్యక్షుడు శౌరెడ్డి, కోశాధికారి కృష్ణారావు, విజయకుమార్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, మహేంద్ర,నరసింగరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్ రెడ్డి

ఎన్‌బీకేఆర్‌లో రెండో రోజూ ఉద్రిక్తత

పోలీసుల మోహరింపు



ఎన్‌బీకేఆర్ ప్రాంగణంలో మోహరించిన పోలీసులు

విద్యానగర్(కోట), న్యూస్‌టుడే : కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం కూడా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈక్రమంలోనే పోలీసులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించారు. ఉదయం నేదురుమల్లి పద్మనాభరెడ్డి, ఆయన కుమారుడు ఉదయశేఖర్‌రెడ్డి, మనవడుతో కళాశాల గేట్ వద్దకు వచ్చారు. అయితే పోలీసులు మాత్రం పద్మనాభరెడ్డి, రాంకుమార్‌రెడ్డి మాత్రమే లోనికి రావాలని, మిగత వారిని పంపేది లేదని చెప్పారు. ఈనేపథ్యంలోనే గేట్ వద్దే పద్మనాభరెడ్డి, ఉదయశేఖర్‌రెడ్డి, మనవడు నిలిచి పోయారు. నేదురుమల్లి. రాంకుమార్‌రెడ్డి కళాశాలలోకి వెళ్లారు. విద్యానగర్, గూడలి పరిసరా ప్రాంతాల్లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు నాయకులు, అభిమానులను చెదరగొట్టారు. పరిస్థితి అదుపులోకి వచ్చింది. 144 సెక్షన్ విధించి ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసులు భద్రతను కల్పిస్తున్నారు.

జిల్లా ఎస్పీ వద్దకు వెళ్లిన వివాదం : ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల వివాదాంశం జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ వద్దకు చేరింది. ఎస్పీ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, నేదురుమల్లి పద్మనాభరెడ్డిలను నెల్లూరుకు పిలిపించారు. ఈక్రమంలోనే ప్రస్తుతం విద్యానగర్‌లో ఉత్కంఠ నెలకొంది.

డైరెక్టర్‌పై దౌర్జన్యం దారుణం : అధ్యాపకులు

విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నేదురుమల్లి పద్మనాభరెడ్డి, ఉదయశేఖర్‌రెడ్డి, మనవడులు దౌర్జన్యంగా డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి ఛాంబర్‌లోకి వెళ్లి రాజీనామా చేసి వెళ్లాలని బెదిరించడం దారుణమని ప్రొఫెసర్ వెంకట్రావ్, పలువురు విభాగాధిపతులు ఖండించారు. కళాశాలలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి గుండెకు సర్జరీ చేసుకుని ఉన్నారని తెలిపారు. జరిగిన సంఘటనతో ఆయన అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. తాము కరస్పాండెంట్ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి ఆధ్వర్యాన ప్రశాంతంగా పని చేస్తున్నామన్నారు.



కిం కర్తవ్యం?

ఈనాడు, నెల్లూరు

విచారణ ముగిసిందన్న ఆనందం లేదు. ఆందోళన తొలగిపోయిందన్న భావన లేదు. మళ్లీ మరోసారి విచారణకు రావాలని పోలీసు అధికారులు ముందే చెప్పారు. వ్యూహాత్మకంగా వ్యవహరించిన పోలీసులు మొదటి విడతగా మంగళవారం ఉదయం విచారణ ముగిసిన వెంటనే ఎమ్మెల్యేలిద్దరినీ మళ్లీ ఈ నెల 27వ తేదీన విచారణకు రావాల్సి ఉంటుందన్న సంకేతాలను ఇచ్చి పంపారు. రెండో విడత విచారణ అనేప్పటికి కొంత ఆందోళన నెలకొంది. మొదటి దఫా జరిగిన విచారణలో పెద్దగా ఇబ్బందికరమైన ప్రశ్నలు ఎదురుకాలేదు. రెండో సారి విచారణ కీలకంగా ఉంటుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఎమ్మెల్యేల నుంచి సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించిన తర్వాత.. వాటి ఆధారంగా సీడీఆర్‌లో నమోదైన వివరాలన సరిపోల్చనున్నారు. వాటి నుంచి వచ్చిన వివరాలతో మరోసారి ప్రశ్నావళిని తయారు చేస్తారని తెలిసింది. దీని కోసం అడుగు ఎలా ముందుకు వేయాలనే దానిపై కూడా పోలీసులు సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు. అయితే, అవసరమైతే ప్రశ్నిస్తామని పోలీసు అధికారుల చెప్పినట్లు ఎమ్మెల్యేలు తెలిపారు. దీన్నిబట్టి విచారణ ఉంటుందా? ఇంతటితో సరిపెడతారా అన్నది తేలాలి.



విచారణకు వస్తున్న గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి

ల్యాప్‌టాప్‌లోని ప్రతి అంశం శోధన

మరోవైపు పోలీసులు మాత్రం బెట్టింగ్ కేసును పూర్తి స్థాయిలో విచారిస్తున్నారు. ల్యాప్‌టాప్‌లో లభించిన సమాచారం మేరకు గతంలో జరిగిన లావాదేవీలకు సంబంధించిన విషయాలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నారు. భూముల కొనుగోలు.. విక్రయాలు.. నగదు బదిలీలకు సంబంధించి ల్యాప్‌టాప్‌లో ఎలాంటి సమాచారం ఉన్నా.. వారిని కూడా పిలిపించి విచారిస్తున్నారు.



నగర ఎమ్మెల్యేను లోనికి తీసుకెళుతున్న పోలీసులు

కూపీ లాగుతున్నారు

ఇతర జిల్లాలకు సంబంధించిన వారికి ఇక్కడి నుంచి సంబంధాలు ఉన్న విషయమై కూడా కూపీ లాగుతున్నారు. మరోవైపు ఎమ్మెల్యేలను ప్రశ్నించిన సమయంలో అధికారులు అడిగిన ప్రశ్నలను ఖండించారు. దీంతో మొత్తం వ్యవహారానికి సంబంధించి పోలీసుల దగ్గర ఉన్న ఆధారాలతో మరోసారి విచారణకు సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

విచారణలో పోలీసు అధికారులు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యేలు ఇద్దరూ ఖండిస్తూ సమాధానాలు చెప్పారు. దీంతో పోలీసులు తమ దగ్గర ఉన్న సమాచారానికి సంబంధించి పూర్తి ఆధారాలను ఎమ్మెల్యేల ముందు ఉంచటానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా మరోసారి విచారణకు రావాలని చెప్పినట్లు తెలుస్తోంది.

- తాజాగా తూర్పుగోదావరి జిల్లాలో కూడా బెట్టింగ్ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే జిల్లాలో కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడి లింకుల ఆధారంగా తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో పోలీసులు 16 మందిని అరెస్టు చేశారు. ఇదే విషయమై జిల్లా ఎస్పీ రామకృష్ణ మాట్లాడుతూ అక్కడి కేసుతో మనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అక్కడి పోలీసులే కేసును విచారిస్తున్నట్లు చెప్పారు.

ఎవరిది పైచేయి

మొత్తంగా చివరికి ఎవరికి పైచేయిగా మారుతుందనే దానిపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బెట్టింగ్ కేసు విచారణ ఇంతటితో ముగుస్తుందా? మరింత కొనసాగుతుందా? అనే కోణంలో కూడా పలువురు ఆసక్తికరంగా చెప్పుకునే పరిస్థితి ఉంది. మరో ఇద్దరు ఎమ్మెల్యేలను విచారణకు పిలిచే అవకాశం ఉందని భావిస్తున్నారు. అది కూడా ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే కావటం గమనార్హం. దీంతో బెట్టింగ్ కేసు విచారణ రాజకీయ రంగు పులుముకునే అవకాశం ఉంది. ఇప్పటికే వైకాపా ఎమ్మెల్యేలను విచారణకు పిలవటంతో.. పార్టీ మద్దతుతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్న ఆలోచనలో ఉన్నారు.

జిల్లాలో ఇదే మొదటిసారి

ఎమ్మెల్యే హోదాలో బెట్టింగ్ కేసులో విచారణకు హాజరైన దాఖలా గతంలో ఎన్నడూ జిల్లాలో లేదు. ఇంత పెద్ద స్థాయిలో అరెస్టులు కూడా జరిగిన దాఖలా లేదు. మొదటిసారి ఇద్దరు ఎమ్మెల్యేలు బెట్టింగ్ వ్యవహారంలో పోలీసు కార్యాలయానికి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే తీరులో ఇతర కేసుల్లో కూడా ఎమ్మెల్యే హోదాలో పోలీసు కార్యాలయానికి ఎవరూ రాలేదన్నది అధికారుల మాట. ప్రస్తుతం బెట్టింగ్ మరకతో విచారణకు వచ్చిన ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం తమకు బుకీల ఆర్థిక లావాదేవీలతో ఎలాంటి సంబంధం లేదని చెబుతున్నారు. పోలీసులు మాత్రం బుకీలతో ఆర్థిక వ్యవహారాలు ఉన్నాయన్న కోణంలో విచారణకు పిలిచారు.

విస్తృత బందోబస్తు

ఎమ్మెల్యేల విచారణ నేపథ్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలోనికి ఎవరినీ అనుమతించలేదు. ప్రధాన ద్వారం దగ్గర పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయం లోనికి పోలీసు సిబ్బంది మినహా.. ఇతరులు ఎవరినీ రానీయలేదు. ఎవరైనా వ్యక్తిగత పనులపై వస్తే.. వెనక్కు పంపారు. కేవలం ఎమ్మెల్యేల విచారణ పూర్తయ్యే వరకు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు.

భయపడొద్దు.. నేనున్నా

సాక్షాత్తు పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇద్దరు ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి.. భయపడొద్దని భరోసా ఇచ్చారు. పార్టీ అండగా ఉంటుందని చెప్పటం.. అవసరమైతే ప్రత్యేక నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలన్న ఆలోచనలో ఉన్నారు. విచారణ ఎదుర్కొని బయటకు వచ్చిన ఎమ్మెల్యేలు ఇద్దరూ విచారణ జరిగిన తీరును వివరించిన తర్వాత.. బుకీల్లో తెదేపా నేతలతో సన్నిహిత సంబంధం ఉన్న వారు అయిదుగురు ఉన్నారని.. వారిపై సాధారణ కేసులు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. అలాగే తెదేపా నేతలను ఎందుకు విచారణకు పిలవరనే విషయమై పార్టీ తరఫున నిలదీస్తామన్నారు. దీంతో బెట్టింగ్ వ్యవహారం చివరకు రాజకీయ మలుపులకు కేంద్రంగా మారే అవకాశం ఉందన్న ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. దీన్నిబట్టి పోలీసులు విచారణ ముందుకు తీసుకెళ్తారా? అనేది ఆసక్తికరంగా మారింది.

బురద చల్లేందుకే..

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరుగ్రామీణ ఎమ్మెల్యే

రాజకీయ ప్రత్యర్థులను వేధించేందుకు, సాధించేందుకే ప్రభుత్వ పెద్దలు కొందరు క్రికెట్ బెట్టింగు కేసులను నీరు గారుస్తున్నారని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. క్రికెట్ బెట్టింగు విషయంలో నోటీసు అందుకున్న గ్రామీణ ఎమ్మెల్యే విచారణ నిమిత్తం మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకున్నారు. 10.50గంటలకు చేరుకున్న ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి 10.52 గంటలకు కారు దిగి 10.59 గంటలకు లోపలికి వెళ్లారు. అనంతరం 1.58 గంటలకు బయటకు వచ్చారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. విచారణాధికారులు అడిగిన ప్రతి ప్రశ్నకు తాను సమాధానం ఇచ్చానని పేర్కొన్నారు. 27వ తేదీ మరలా విచారణకు రావాలని పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నగర మేయరు అబ్దుల్ అజీజ్‌ను మేయరుగా చేసేందుకు నగర ఎమ్మెల్యేతో పాటు గోవా వెళ్లారని, ఆయా ఖర్చులు కృష్ణసింగ్ ఇచ్చినట్లు ప్రశ్నించారని తెలిపారు. అదే విధంగా రూప్‌కుమార్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, ఎల్‌ఎస్‌ఆర్ అనే వ్యక్తులతో ముడుపులు అందాయా ప్రశ్నించినట్లు తెలిపారు. ఇలా ప్రశ్నలకు తాను కూడా సమాధానం చెప్పానని తెలిపారు. కావాలనే కొందరు నాపై బురద చల్లేందుకు ఇవన్నీ చేస్తున్నారని ఆరోపించారు. క్రికెట్ బెట్టింగులను రూపుమాపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, రాజకీయంగా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. జిల్లా పోలీసు బాస్ అయిన ఎస్పీ స్వయంగా 3, 14, 18 తేదీల్లో క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో ఏ ఎమ్మెల్యే పాత్ర లేదని చెప్పారని, కానీ అంతలో 20న నోటీసులు జారీ చేయడం వెనక ఆంతర్యమేమిటో ప్రజలే ఆలోచించాలన్నారు. హుటాహుటిన నోటీసులు జారీ చేయడంపై అనేక అనుమానాలు ఉన్నాయంటూ పేర్కొన్నారు. **- నెల్లూరు (వీఆర్సీ సెంటర్),న్యూస్‌టుడే**



తల్లి సాక్షిగా సంబంధం లేదు

అనీల్ కుమార్ యాదవ్, నెల్లూరు నగర ఎమ్మెల్యే

పోలీసు వ్యవస్థపై ఉన్న నమ్మకంతో తాను విచారణకు హాజరయ్యాయని.. మంగళవారం పెళ్లి రోజు అయినా అన్ని కార్యక్రమాలు పక్కన పెట్టి విచారణకు వచ్చానని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనీల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. తల్లి సాక్షిగా తనకు బెట్టింగులకు ఎలాంటి సంబంధం లేదని, ఆర్థిక లావాదేవీలు నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 11.58 గంటలకు హాజరైన ఎమ్మెల్యే ఆయన నేరుగా కార్యాలయం లోపలికి వెళ్లారు. మధ్యాహ్నం 3.13 గంటలకు బయటకు వచ్చారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. పోలీసులు అడిగిన ప్రశ్నల గురించి మాట్లాడారు. కృష్ణసింగ్ ఎవరనేది ప్రశ్నించడం జరిగిందని తెలిపారు. తనకు ఎలాంటి వ్యక్తిగత సంబంధాలు లేవని చెప్పినట్లు వివరించారు. . రాజకీయాల్లో తనకు ఉన్న రూ. 30కోట్ల ఆస్తులు అమ్ముతూ కొనసాగుతున్నానే తప్పా ఏ ఒక్కరి దగ్గర రూపాయి కూడా అడిగిన దాఖలాల్లేవన్నారు. కావాలంటే ఒక ఎమ్మెల్యేగా డబ్బు సంపాదించుకోవచ్చని కానీ ఇప్పటికీ రూ.2కోట్లు బ్యాంకులో లోను తీసుకున్నానని తెలిపారు. నాతో పాటు ఉన్న వారందరూ పంటర్లే తప్ప బుకీలు కాదని స్పష్టం చేశారు. వారంతా రూ.కోట్లు అప్పుల పాలైన బాధితులని తెలిపారు. తెదేపాకు చెందిన బుకీలు దొరికితే వారికి నోటీసులు జారీ చేయలేదని, కేవలం పంటర్లే దొరికిన వారికి ఇద్దరు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇవి తనను అణచి వేసేందుకు చేస్తున్న కుట్రలని తెలిపారు. ముఖ్యమంత్రి స్థాయి నుంచి కిందస్థాయి వరకు నాపై దృష్టి పెట్టారని తెలిపారు. నంద్యాలలో ఉన్నప్పుడు నోటీసులు అందించడం అంత అవసరం ఏముందని ప్రశ్నించారు. 21న కచ్చితంగా అక్కడ నుంచి రావాల్సిందేనని, అది తెలిసి కూడా నోటీసులు అందించడం వెనక ఆంతర్యమేమిటనన్నారు. నా కుటుంబం, కార్యకర్తలు, నాకు ఓటు వేసిన నియోజకవర్గ ప్రజలు 'నేను ఒక్క రూపాయి తీసుకోలేదని నమ్మితే చాలని, ఇంత కంటే నాకు ఏమీ అవసరం లేదు'అని అన్నారు.

ఏకో దంతాయ.. ఆరోగ్య ప్రదాయ!

చవితి పర్వదినం.. పర్యావరణ హితం

సంప్రదాయం ఆచరణీయం



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయుడు



త్రిముఖ వినాయకుడు

పండగలు.. సనాతన సంప్రదాయానికి ప్రతీకలు.. ప్రతి పండగా పర్యావరణహితమే. ఆరోగ్య రక్షణకు ఉద్దేశించినవే. సంస్కృతితో పాటు మానవ సంబంధాలు, వ్యాధుల నివారణకు మార్గంగా అనాదిగా నిర్వహిస్తున్నారు. పర్యావరణానికి అనుసంధానంగా చేసే నిర్వహించడం ఆనవాయితీ. కానీ ఆధునికపోకడలతో పండగల తీరు మారింది. కంప్యూటర్ యుగంలో సంప్రదాయాలకు స్వస్తి పలికారు. ఫలితంగా పర్యావరణం కలుషితమవుతోంది. ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి. అందుకు నిదర్శనమే వినాయక చవితి. ఊరూవాడా ఆనందంగా నిర్వహించే ఈ పండగ గతి తప్పింది. రంగు రంగుల బొమ్మలతో నిర్వహిస్తున్నారు. నీరు, పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారు. ఈ బాట వీడి సంప్రదాయబద్ధంగా చేసుకోవాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని హితవు పలుకుతున్నారు. ఈనేపథ్యంలో సంప్రదాయబద్ధంగా జరుపుకుంటే కలిగే ఉపయోగాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

– న్యూస్‌టుడే, కావలి, తోటపల్లిగూడూరు, సంగం,ముత్తుకూరు

వర్షాకాలంలో వ్యాధికారక క్రిములు పెరుగుతాయి. దీంతో ప్రజలు వ్యాధులకు గురవుతున్నారు. ఈసమయంలో వినాయకచవితి పండగను నిర్వహించుకోవడం ప్రారంభించారు. అయితే ఈపండగను పర్యావరణహితంగా చేసుకోవడానికి పూర్వీకులు ఔషధ గుణాలున్న పత్రితో పూజించడాన్ని ఆచారంగా ప్రవేశపెట్టారు. అందుకు 21 రకాల ఆకులను వినియోగించాలని నిబంధన విధించారు. వీటన్నింటిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. వారం రోజులపాటు జరిగే వినాయకుడికి పత్రి పూజతో వాతావరణంలో క్రిములు అంతరించిపోతాయి. దీంతో ప్రజలకు వ్యాధుల నుంచి విముక్తి కలుగుతోంది. ఆరోగ్యం సిద్ధిస్తోంది.

ఉత్తరేణి : ఈ ఆకు గాయాలకు బాగా పనిచేస్తోంది. యాంటీ సెప్టిక్‌గా ఉపయోగపడుతోంది. ఈ పుల్లతో దంతాలను శుభ్రం చేసుకుంటే పటిష్ఠంగా ఉంటాయి. అలాగే చెవిపోటు, మూత్ర పిండాల వ్యాధులు నయం చేయడానికి ఉపయోగపడుతోంది.

మామిడి : ఇది శుభాలకు సూచిక. ఏ పండగ జరిగినా గుమ్మాలకు ఈ ఆకులు తోరణాలుగా కడతారు. ఇందులో కాల్షియం, విటమన్ సి పుష్కలంగా ఉంటుంది. రక్త విరోచనాలను అరికడుతోంది. దీంతో వినాయకుడికి పూజ చేసే సమయంలో ఈ వాసన సోకితే చాలు శుభం జరుగుతోంది.

తులసి: ఈ మొక్కలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. బీపీని నియంత్రిస్తోంది. ఫలితంగా గుండెజబ్బులు రాకుండా కాపాడుతోంది. అలాగే దగ్గు. జలుబు, జ్వరం తదితర వ్యాధుల నివారణకు ఉపయోగపడుతోంది. ఈ మొక్క వాసన తగిలినా ఎంతో మంచిదని ఇళ్లలో పెంచుకుంటుంటారు.

గరిక : ఇది ఎక్కడైనా లభిస్తోంది. కానీ దీనితో చర్మ సంబంధ వ్యాధులను నయంచేయవచ్చని ఆయుర్వేద శాస్త్రంలో ఉంది. ఎన్నో మందుల్లో దీన్ని వినియోగిస్తున్నారు.

రేగు : రేగు ఆకులు, పండ్లలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. రక్త సంబంధ వ్యాధులు నివారణ కలుగుతాయి. అలాగే చిన్నపిల్లలకు వచ్చే వివిధ వ్యాధులను దీనితో నయం చేయవచ్చు.

గన్నేరు : ఈ చెట్టు కాయలు విషపూరితమైనా దీని ఆకులకు పలు వ్యాధులను నయం చేసే గుణం ఉంది. జ్వరం, చర్మ సంబంధ వ్యాధులను నివారిస్తోంది. ప్రధానంగా ఈ ఆకుల రసాన్ని తేలు కాటు వేసిన చోట రాస్తే ఉపశమనం లభిస్తోంది.

మారేడు : ఆయుర్వేదంలో ఈ చెట్టుకు విశేష ప్రాధాన్యముంది. దీన్ని ఎన్నో మందుల తయారీలో వాడతారు. ఈ ఆకులకు మధుమేహ వ్యాధిని నియంత్రించే శక్తి ఉంది. అలాగే కామెర్లను కూడా తగ్గిస్తోంది.

మాచీపత్రం : అరుదుగా లభిస్తోంది. ఈ ఆకుల రసం పూస్తే ఒంటిపై లేచే దద్దుర్లు నయమవుతాయి. నేత్ర సంబంధ వ్యాధులను కూడా నయం చేయవచ్చు.

వాకుడు : ఇది నేడు అరుదుగా లభిస్తోంది. దీనికి జలుబు, దగ్గు, జ్వరం తదితర వ్యాధులను నయం చేసే శక్తి ఉంది.

వావిలి : దీని వాసన తగిలినా చాలు. ఆకుతో చెవిపోటు తగ్గుతోంది.

జాజి : జీర్ణకోశ సంబంధ సమస్యలు తగ్గుతాయి. అలాగే చర్మ సంబంధ సమస్యలు తగ్గుతాయి. నోటి దుర్వాసన కూడా తగ్గుతోంది.

గండకీ పత్రం : ఈమొక్క అంతరించిపోతోంది. అయితే దీనికి నరాల సంబంధ వ్యాధులను నయం చేసే శక్తి ఉంది. మూర్ఛ వ్యాధిని నయం చేస్తోంది. దీనికి సంబంధించిన మందుల్లో దీన్ని వినియోగిస్తారు.

విష్ణుక్రాంత : ఈ మొక్క కూడా అరుదుగా కనిపిస్తోంది. దీనికి జ్వరం తగ్గించే ఔషధ గుణం ఉంది. అలాగే జలుబు తదితర రుగ్మతలను నయం చేస్తోంది.

జమ్మి : పురాణ కాలంలోనే ఎంతో చరిత్ర ఉన్న ఈ చెట్టు బెరడు, ఆకులతో పలు ఔషధాలు తయారుచేస్తారు. దీనికి అతిసార వ్యాధి తగ్గించే గుణం ఉంది. అలాగే ప్రమాదకరమైన కుష్ఠు వ్యాధి నివారణ మందుల్లో దీన్ని వినియోగిస్తారు.



రావి : కామెర్లు తగ్గుతాయి. వాంతులు, విరేచనాలను తగ్గిస్తోంది.

దానిమ్మ : అతిసార వ్యాధికి చక్కగా పనిచేస్తోంది. చర్మ సంబంధ వ్యాధులు కూడా నయమవుతాయి.

దేవదారు : ఈ మొక్క ఎక్కడో కానీ లబించదు. దీనితో ఉదర సంబంధ వ్యాధులు నయం చేయవచ్చు. అలాగే నేత్ర సంబంధ వ్యాధులు కూడా నయమవుతాయి.

మరువం : సువాసనలు వెదజల్లే ఈ పత్రంలోనూ ఔషధ గుణాలు ఉన్నాయి. జీర్ణ సంబంధ సమస్యలు నయమవుతాయి. అలాగే వెంట్రుకలు రాలడాన్ని నివారిస్తోంది.

జిల్లేడు: దీంతో చర్మ సంబంధ వ్యాధులు నివారణ అవుతాయి. చిన్న పిల్లల్లో పలు వ్యాధులు నివారణకు దీని ఆకును వినియోగిస్తారు. తిమ్మిర్లు తగ్గాలంటే ఈ ఆకును వినియోగిస్తే సరి.

మద్ది : గుండె జబ్బులను నివారించే శక్తి ఉంది.

రావి: గ్రామాల్లోని కూడళ్లలో కనిపించే ఈ చెట్టుతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. దీని ఆకులతో కామెర్లు, వాంతులు నివారణ అవుతాయి. అలాగే చర్మ సంబంధ వ్యాధులు కూడా నయం చేసేందుకు ఆయుర్వేద మందుల్లో వినియోగిస్తున్నారు.





పూలతో వినాయకుడు.. గుమ్మడికాయలోని వినాయకుడి ప్రతిమ



చిన్నారులు మార్గదర్శకులు





మట్టి గణపయ్యతో బాలికలు

మండల కేంద్రమైన సంగంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో వినాయక చవితి పండగ సంప్రదాయ బద్ధంగా పర్యావరణ హితంగా జరుపుకుంటున్నారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నారు. గురుకుల పాఠశాలలో 600 మందికి పైగా బాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు. అయిదోతరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు ఉన్నారు. సంక్రాంతి, దసరా, క్రిస్మస్ పండుగలకు ఈపాఠశాలలో కొద్ది రోజుల పాటు సెలవులు ఇస్తారు. విద్యార్థులు ఇళ్లకు వెళ్లి తమ కుటుంబాలతో కలసి పండగ చేసుకుంటారు. వినాయక చవితి పండగకు మాత్రం వెసులు బాటు వీరికి ఉండదు. కేవలం ఒక రోజు మాత్రమే సెలవు దినం. దీంతో విద్యార్థులు ఇక్కడే పండగ చేసుకుంటారు. దీంతో విద్యార్థులు కొన్నేళ్లుగా ఇక్కడే మట్టితో వినాయక ప్రతిమలు సొంతంగా తయారు చేసుకుంటున్నారు. పాఠశాలకు సమీపంలో ఇటుక బట్టీలు ఉన్నాయి. అక్కడ నుంచి పాఠశాలలో ఉపాధ్యాయులు వీరికి మట్టిని తెచ్చిస్తారు. ఈ మట్టితో విద్యార్థులు చిన్న గణపయ్య నుంచి ఒక అడుగు ఎత్తు కలిగిన వినాయక విగ్రహాల వరకు తయారు చేస్తారు. విద్యార్థులందరికీ తరగతుల వారీగా, ఈవిగ్రహాలను అందిస్తారు. పాఠశాల మొత్తానికి కలిపి ఒక విగ్రహాన్ని తయారు చేసుకుంటారు. ఈవిగ్రహాలకు పండగ రోజున పూజలు చేసి విద్యాభ్యాసంలో తమకు విఘ్నాలు కలిగించకుండా, విద్యాబుద్ధులు ప్రసాదించాలని కోరుకుంటూ ప్రార్థనలు చేస్తారు. అదేరోజు సాయంత్రం పాఠశాలకు ఎదురుగా ఉన్న ఎర్రచెరువులో నిమజ్జనం చేస్తారు.

పూర్తిగా మట్టితోనే: ఇక్కడ గతంలో కాటమ్మ అనే విద్యార్థి తన సృజనాత్మకతతో మట్టితో విగ్రహాలు తయారు చేయడం ప్రారంభించింది. కాటమ్మను అనుసరించిన విద్యార్థులు ఏటా ఈవిగ్రహాలు తయారు చేస్తున్నారు. హైమావతి, కోకిల, సంధ్యారాణి మట్టి గణపయ్యలను తయారు చేయడంలో సిద్ధహస్తులుగా ఉన్నారు. వీరు తయారు చేసే విగ్రహాల్లో పూర్తిగా మట్టిని మాత్రమే వినియోగిస్తారు. రంగులు ఏమాత్రం ఉపయోగించరు.



మూలపేట శివాలయంలో మట్టిబొమ్మలను సిద్ధం చేస్తున్న దృశ్యం

సంప్రదాయాన్ని కాపాడండి

మహేష్, లలితా పరమేశ్వరి ఆశ్రమ పీఠాధిపతి,



వినాయక చవితి ఎంతో గొప్ప పర్వదినం. వినాయక చవితి పూర్తిగా ప్రకృతిపరమైన పండగ. అనేకరకాల చెట్ల పండ్లను, ఆకులను పూజకు పత్రిగా మలచుకుంటారు. నీటిగుంటల్లో, చెరువుల్లో మట్టిని తీసుకొచ్చి స్వామివారి ప్రతిమలను తయారుచేస్తారు. ఇది మన సంప్రదాయం. ఈ సంప్రదాయ విలువలను కాపాడండి. రసాయనాల జోలికి వెళ్లకండి.

పండగకు అందుబాటులో మట్టి విగ్రహాలు

బాబునాయుడు, ప్రజా సైన్సు వేదిక

జిల్లా కేంద్రంలో మట్టితో తయారుచేసిన విగ్రహాలను అందుబాటులోకి తెస్తున్నాం. ఏటా కాలుష్య నియంత్రణ మండలి, ప్రజా సైన్సు వేదిక ఆధ్వర్యంలో చిన్న విగ్రహాలను రైతుబజార్లు, బస్టాండు సమీపంలో ఏర్పాటు చేస్తున్నాం. ఈనెల 23, 24 తేదీల్లో ఆయా కేంద్రాల వద్ద నామమాత్రంగా రూ.5, రూ.10లకే విక్రయాలు చేస్తాం. విగ్రహాల తయారీ, లభించే ప్రాంతాలు ఇతర వివరాలకు 94412 14040, 77320 40890 అనే చరవాణిల్లో సంప్రదించవచ్చు.

విద్యార్థుల కృషి ప్రశంసనీయం

విజయలక్ష్మి, ప్రధానాచార్యులు



విద్యార్థులు సృజనాత్మకతతో, పర్యావరణాన్ని కాపాడేందుకు తమ వంతు బాధ్యతగా మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేయడం, ప్రశంసనీయం. ఈపాఠశాలలో ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాం. పర్యావరణ పరిరక్షణ గురించి ఇక్కడ విద్యార్థుల ద్వారా సమాజంలో తెలియజేయడం ఆనందంగా ఉంది.

గర్భిణులు ఇంకా జాగ్రత్తగా ఉండాలి

డాక్టర్ కవితా కిరణ్, సీనియర్ గైనకాలజిస్ట్

పదకొండురోజులపాటు రసాయనాలతో కూడిన వినాయక ప్రతిమలను ఉంచి పూజలు చేయడం పరిపాటిగా మారింది. రసాయనాల గణనాథుల దగ్గర ఎక్కువసేపు గర్భిణులు ఉండకూడదు. వాటికి సంబంధించిన వాసనలు తగలకూడదు. లోపల రసాయనాల ప్రభావంతో గర్భంలో ఉన్న బిడ్డకు కూడా ప్రమాదం.



కాలుష్య రహితంగా పండగ


తాతిరెడ్డి, డాక్టర్‌రామ్ సెంటర్ డైరెక్టర్



గజముఖాన్ని ధరించిన గణనాథుడు పర్యావరణ మిత్రుడు. అందుకే ఆయనకు 21 రకాల ఆకులతో పూజిస్తారు. ఆయన ప్రతిమ మట్టి ద్వారా కరిగి ప్రకృతిలో కలిసిపోతాడు. దీనివల్ల పార్వతీ పుత్రుడు భక్తులకు అనుగ్రహం ఉంటుంది. ఎంతటి భారీ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నది కాదు. ఎంత పర్యావరణ సహితంగా, కాలుష్య రహితంగా ఉత్సవాలు చేశామన్నదే కావాలి. అందుకు మట్టి విగ్రహాలనే పూజించాలి.

రంగు విగ్రహాలతో వ్యాధులు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు వేసే రంగుల్లో భార లోహాలు ఉంటాయి. ఆకర్షణీయంగా కనిపించేందుకు వేసే రంగుల్లో లెడ్, మెర్క్యురీ, క్రోమియం, అర్సనిక్ తదితర రసాయనాలు ఉంటాయి. వీటితో ఎన్నో వ్యాధులు ప్రబలుతాయి. ఈ రసాయనాలు నీటిలో కలిస్తే మనిషి నాడీ వ్యవస్థ మొదలు, గుండె, కిడ్నీ తదితర వ్యాధులకు గురవుతారు. ఇప్పటికే ఈవ్యాధులతో ప్రజలు ఎంతోమంది బాధపడుతున్నారు. మార్కెట్‌లో విక్రయించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు చెరువుల్లో వేయడంతో మత్స్య సంపద దెబ్బతినే అవకాశం ఉంది. ఎన్ని ఏళ్లయినా భూమిలో కలిసిపోదు. సిలికా, గాజు, జింకు, చాక్‌పీస్ పొడి భూమిపై, నీటిలో కలిస్తే ప్రమాదకరం. రసాయన రంగుల కారణంగా నేత్ర సంబంధ సమస్యలు వచ్చిన సంఘటనలు కూడా ఉన్నాయి. మెర్క్యురీ సల్ఫేట్‌తో చర్మ సంబంధ అలర్జీలు వచ్చే అవకాశం ఉంది.



రంగులతో అనర్థాలు

వై..వెంకటేశ్వర్లు, వైద్యాధికారి, తుమ్మలపెంట పీహెచ్‌సీ



ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, అధిక రంగులు, రసాయనాలు నీటిలోకి వదులుతున్నాం. దీనివల్ల నష్టం కంటికి కానరాకపోయినా రసాయనాలు, పీచుపదార్థాలతో నీరు కలుషితమవుతోంది. ఈ నీటిలోనే మునగడంతో ఇటు భక్తులకు అనారోగ్యాలు, పెద్దవి కాకపోయినా ఉత్పత్తి అయ్యే జలచరాలు నశిస్తాయి. ఈ నీటిలోని చేపలను ఆహారంగా తీసుకునే వారిపైనా ప్రభావం ఉంటుంది.

చిన్నపిల్లలకు ప్రమాదకరం

సీనియర్ వైద్యనిపుణులు, డాక్టర్ యశోదర



రసాయనాలతో కూడి రంగులను వాడి వినాయక ప్రతిమలను తయారు చేయడం హానికరం. ఈ రసాయనాల్లో ప్రమాదకరమైనవి ఉన్నాయి. వీటిలో ఏదైన ఒకటి చిన్నపిల్లలు ఎక్కువ వాసన చూసినా.. వారి కళ్లల్లో పడినా ఎంతో ప్రమాదకరం.

పోలీసు వీరులు ఉత్తమ సేవకులు

పోలీసు ఉద్యోగం అంటే కత్తి మీద సామే.. జవాను లాంటివారే. సైనికులు సరిహద్దుల్లో కాపలాగా ఉంటే పోలీసులు పట్టణాలు, పల్లెల్లో శాంతిభద్రతల పరిరక్షణకు రేయింబవళ్లు పనిచేయాలి. విరామం లేని విధులు. అందునా ఎన్నో ఆరోపణలు. అయితే ఎన్ని ఆటుపోట్లు ఉన్నా వారు విధుల్లో సమర్థంగా పనిచేశారు. ప్రజలతో కలసిపోయారు. శాంతిభద్రతలకు మెరుగుకుపాటుపడ్డారు. పాలకులు గుర్తింపు పొందారు. రాష్ట్ర ఉత్తమ పోలీసు సేవా పతకాలు పొందారు. ఇటీవల జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. ఈనేపథ్యంలో వీరిపై ప్రత్యేక కథనం.



ప్రభుత్వం నుంచి అందున్న సేవా పతకం

న్యూస్‌టుడే, వెంకటగిరి

మండలంలోని వల్లివేడులోని రాష్ట్ర ప్రత్యేక పోలీసు బెటాలియన్‌లో పనిచేస్తున్న రిజర్వుడ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పాల్‌రాజ్ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవా పతకాన్ని అందజేసింది. ఆయన తండ్రి తమిళనాడులోని విల్లుపురానికి చెందిన తిరుచేలన్ వరంగల్‌లోని బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. తండ్రి అడుగుజాడల్లోనే పాల్‌రాజ్ కూడా 1978లో వరంగల్‌లోని బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా చేరారు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా వరంగల్ జిల్లా ఏటూరు నాగారంలో నక్సల్స్ ఏరివేత కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1980లో ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవల్లి పోలీస్ స్టేషన్‌లో సెంట్రీ డ్యూటీ చేస్తుండగా నక్సల్స్ చేసిన దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టారు. ఈ ప్రాంతంలో నిర్వహించిన నక్సల్స్ సమావేశం ప్రాంతాన్ని చుట్టుముట్టి ఎన్‌కౌంటర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఇండ్లగుండ్ల వద్ద కూంబింగ్‌లో పాల్గొన్నారు. దాదాపు 14 సంవత్సరాల పాటు తెలంగాణ ప్రాంతంలో విధులు నిర్వహించారు. కూంబింగ్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.

ప్రజా సేవలో పాల్గొంటా : పాల్‌రాజ్



దాదాపు 39 సంవత్సరాలుగా బెటాలియన్‌లో విధులు నిర్వహించాను. ఉద్యోగంలో ఒక్క చిన్న రిమార్కు కూడా లేకుండా పనిచేశాను. విశ్రాంత జీవితంలో నా వంతుగా ప్రజా సేవ చేసేందుకు కృషి చేస్తాను. ప్రధానంగా పర్యావరణ పరిరక్షణ ఉద్యమం చేపడతాను. వర్షాకాలంలో మొక్కలు పెంచే కార్యక్రమం చేపడతాను.

వెంకటగిరి బెటాలియన్‌లో..

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలోని వరంగల్ నుంచి వెంకటగిరిలో నూతనంగా ఏర్పాటుచేసిన బెటాలియన్‌కు కానిస్టేబుల్‌గా పాల్‌రాజ్ వచ్చారు. 1992 నుంచి బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. 14 సంవత్సరాలుగా గృహాల నిర్వహణాధికారిగా పనిచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి స్ఫూర్తితో బెటాలియన్‌లో 20 ఎకరాల్లో మామిడితోట వేశారు. సిబ్బంది నివాసాల ముందు కూడా పచ్చదనంగా ఉండాలనే ఉద్దేశంతో అనేక పండ్ల మొక్కలు పెంచారు. కమాండెంట్ల సహాయంతో ప్రతి ఇంటికి కేబుల్ కనెక్షన్ ఇప్పించారు. దాదాపు 12 మంది కమాండెంట్ల వద్ద పనిచేశారు. 1996లో హెడ్‌కానిస్టేబుల్‌గా, 2009లో సహాయ రిజర్వుడు ఇన్‌స్పెక్టర్‌గా, 2012లో రిజర్వుడు ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతులు పొందారు.

బెటాలియన్‌కు రెండో పోలీసు సేవాపతకం

రాష్ట్ర ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌కు పాల్‌రాజ్ రూపంలో రెండో పోలీసు సేవా పతకం వచ్చింది. బెటాలియన్ ఏర్పడిన కొత్తలో కమాండెంట్ రామన్నకు ఈ అవార్డు వచ్చింది. ఆ తరువాత దాదాపు 25 సంవత్సరాలు తరువాత పాల్‌రాజ్‌కు పోలీసు సేవా పతకం వచ్చింది. వరంగల్‌లో కానిస్టేబుల్‌గా బాధ్యతలు చేపట్టిన కాలం నుంచి అనేక పోలీస్ అపరేషన్లలో పాల్గొన్న పాల్‌రాజ్ ప్రభుత్వం నుంచి పదిసార్లు నగదు పురస్కారం అందుకున్నారు. 2007లో సేవా పతకం పొందారు. 2013-14కు బెటాలియన్‌లో ఉత్తమ సేవలు అందించినందుకు కమాండెంట్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. 2015లో ఉత్తమ సేవలకు జిల్లా పరిపాలనాధికారిణి జానకి చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. దాదాపు 39 సంవత్సరాలు పాటు చిన్నపాటి రిమార్కు లేకుండా విధులు నిర్వహించినందుకు 2016లో పోలీసు సేవా పతకం వరించింది. ఈ అవార్డును ఈ ఏడాది తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా అందుకున్నారు. ప్రస్తుతం పదవీ విరమణ చేశారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పోలీసుస్టేషన్‌లో ఏఎస్సై సాయిప్రసాద్ 1984 డిసెంబర్ 16వతేదీ కానిస్టేబుల్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కావలిలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన ఉద్యోగ సాధనకు ప్రత్యేక కృషి చేసి విజయం సాధించారు. కానిస్టేబుల్‌గా 25 ఏళ్లు పనిచేశారు. పోలీసు క్రమశిక్షణకు మారుపేరుగా వివాద రహితంగా విధులు నిర్వర్తించడంతో ఉన్నత అధికారుల మన్ననలు పొందారు. హెడ్‌కానిస్టేబుల్‌గా మూడేళ్లు పనిచేసిన ఆయన 2014లో ఏఎస్సైగా ఉద్యోగోన్నతి సాధించారు. హోదా ఏదైనా స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ ఆయనకే అప్పగించేవారు. నిర్వహణ పకడ్బందీగా ఉండడంతో అధికారులు మన్ననలు పొందేవారు. దీంతో ఎన్నో అవార్డులు అందుకున్నారు.




ఏఎస్సై సాయిప్రసాద్

అవార్డులు : సాయిప్రసాద్ తన ఉద్యోగ ప్రస్థానంలో ఇప్పటివరకు 18 సార్లు రివార్డులు అందుకున్నారు. పనిచేసిన ప్రతి స్టేషన్‌లో రివార్డులు అందుకోవడం ప్రత్యేకత. కలెక్టర్ చేతుల మీదుగా రెండుసార్లు, డీజీపీ చేతుల మీదుగా ఒకసారి అవార్డు అందుకున్నారు. ఎర్రచందనం అక్రమ తరలింపులో చురుగ్గా పనిచేశారు. ఎంతోమంది దొంగలను పట్టుకున్నారు. లక్షలాది రూపాయల విలువైన దుంగలను స్వాధీనం చేసుకున్నారు. కొన్నాళ్ల క్రితం రూ.43 లక్షల నగదు స్వాధీనం కేసులో డీఐజీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇందుకూరుపేట, కలిగిరి, అనంతసాగరం, నాయుడుపేట ఆత్మకూరు పోలీసు స్టేషన్లలో విధులు నిర్వర్తించారు.

ఆకర్షణీయంగా స్టేషన్ : ఆత్మకూరు స్టేషన్ నిర్వహణ చక్కగా తీర్చిదిద్దడానికి ఆయన ప్రత్యేకంగా కృషి చేశారు. ఆవరణలో గూడబాతులు, టర్కీ కోళ్లు, గిన్నె కోళ్లు పెంచడంతో మొక్కలు నాటి పెంచారు. ఆవరణను సుందరంగా తీర్చిదిద్దారు.

మరిచి పోలేని ఆనందం : పోలీసుగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన ప్రతి ఒక్కరి కల ఇండియన్ పోలీస్ మెడల్ తీసుకోవడాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారు. అలాంటి పతకం అందుకోవడం మరిచిపోలేని ఆనందం.





2034లో మీ దగ్గరా చూడొచ్చు!

◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరపున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶ సరే కిట్టూ. బైబై మరి!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Protection = రక్షణ

● మనోజ్ఞం = అందం



నవ్వుల జల్లులు!



టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?

బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- **జి. వెంకట రమణ,** తూర్పునాయుడుపాలెం



టీచర్: రామూ! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?

రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- **పి. నారాయణ,** అనంతపురం

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు ☐☐
2. Beatలో తిను ☐☐☐
3. Teamలో తేనీరు ☐☐☐
4. Stageలో వయసు ☐☐☐
5. Priceలో మంచు ☐☐☐
6. Partలో కళ ☐☐☐
7. Phoneలో ఒకటి ☐☐☐
8. Earthలో చెవి ☐☐☐

- **ఎస్. మణెమ్మ,** కాజీపేట

పట్టికలో పదాలు


P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి





చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- **జి. రమేష్,** పెనుబర్తి

జవాబులు: బొమ్మలో ఉన్నవే: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పది కప్పలూ ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



బొమ్మలో ఉన్నవే


బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X





మన కోడి ఆదరణ కొరవడి...!



పంపిణీ చేసిన వెంటనే కోడి పిల్లలు మృత్యుఒడి ● అడుగడుగునా అధికారుల నిర్లక్ష్యం

● నెరవేరని రాయితీ లక్ష్యం ● నష్టపోతున్న లబ్ధిదారులు

వాకాడు మండలం వెంకటరెడ్డిపాళెంకు చెందిన కావలి మణెమ్మకు మన కోడి పథకం కింద రాయితీతో రూ. 810లు కట్టించుకుని రెండు విడతలుగా 42 కోడిపిల్లలను ఇచ్చారు. అందులో 2016లో ఇచ్చిన 22 కోడి పిల్లలు మూడురోజులకే చనిపోయాయి. రెండో పర్యాయం ఈ ఏడాది 20 కోడి పిల్లలు ఇచ్చారు. ఇందులో 16 చనిపోయాయి. నాలుగు పిల్లలు మాత్రమే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే పథకంలో కోళ్లు ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది.



ఉదయగిరి మండలం తిరుమలాపురం పంచాయతీ దుంపవారిపల్లిలో పోలక పద్మ, చిలకల మాలకొండారెడ్డి, కె.ప్రభాకర్‌రెడ్డి, గోదా చిన్నమాలకొండయ్య, కె. వెంకటేశ్వర్లుతోపాటు మరో ముగ్గురికి పంపిణీచేశారు. రెండు విడతలుగా 40 కోడిపిల్లల చొప్పున అందించారు. అయితే సక్రమంగా ఎదుగుదల్లేక కొంత కాలానికి చనిపోయాయి.

వాకాడు మండలం వెంకటరెడ్డిపాళెంకు చెందిన యల్లమ్మకు రెండు పర్యాయాలు ఇచ్చిన 42 పిల్లల్లో దశలవారీగా 40 వరకు చనిపోయాయి. రాయితీపై పిల్లల్ని ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది.



న్యూస్‌టుడే, కోట

జిల్లాలోని 11 మండలాల్లో 2016 -17 సంవత్సరానికి మనకోడి పథకం కింద 970 యూనిట్లు మంజూరైనాయి. వాకాడు, ఓజిలి, రాపూరు, సైదాపురం, డక్కిలి, బాలాయిపల్లి, దుత్తలూరు, మర్రిపాడు, చేజర్ల, కలువాయి, కొండాపురం మండలాల్లో యూనిట్లు ఇచ్చారు. ప్రతి యూనిట్ ధర రూ. 4,560లు కాగా అందులో రాయితీ రూ. 3,760. లబ్ధిదారు రూ. 810లు చెల్లించాలి. రెండు విడతలుగా 45 వనరాజా, 45 గిరి రాజా కోడిపిల్లలు ఇవ్వాలి. అందుకు భిన్నంగా కొన్ని ప్రాంతాల్లో రెండు విడతలుగా 42 పిల్లలే ఇచ్చారు. వాటి రక్షణకు అవసరమైన గూడు కూడా ఇవ్వలేదు. వాటికి వైద్య పరీక్షలు నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో 11 మండలాల్లోని 10వేల కోడి పిల్లల వరకు మృతి చెందాయి. పొదుపు సంఘాల సభ్యులు తీవ్రంగా నష్టపోయారు. మన కోడి పథకం లక్ష్యం నెరవేరలేదు.

పోషకాహారం అధికంగా ఉత్పత్తి చేయాలని, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం 'మనకోడి' పథకాన్ని చేపట్టింది. తక్కువ సమయంలోనే అధిక బరువు వచ్చే కోళ్ల పెంపకాన్ని మహిళలకు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గిరి రాజా, వనరాజా జాతికి చెందిన కోళ్ల పెంపకం చేపట్టేందుకు పశుసంవర్ధకశాఖ శ్రీకారం చుట్టింది. పథకం లక్ష్యాన్ని మాత్రం చేరలేదు. లబ్ధిదారులు ఎంపిక నుంచి కోడి పిల్లల్ని ఇవ్వడం వరకు అవతవకలు చోటు చేసుకున్నాయి. పర్యవేక్షణ, వైద్య వసతులు లేక మృతి చెందాయి.ఇంకా పలువురు లబ్ధిదారులకు కోళ్లు అందలేదు.రెండేళ్లుగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో సంఘాల సభ్యులు తీవ్రంగా నష్టపోయారు. ఈ పథకం అమలుతీరు తెన్నులపై 'టాస్క్‌ఫోర్సు' కథనం.



వాటా చెల్లించినా ఫలితం లేదు

గూడూరు : నియోజకవర్గంలోని వాకాడు మండలంలో 88 యూనిట్లు మంజూరయ్యాయి. లబ్ధిదారులను డీఆర్‌డీఏ కింద ఐకేపీ అధికారులు ఎంపిక చేసి రూ. 810లు వరకు కట్టించుకున్నారు. 27 యూనిట్లకు మాత్రమే గత ఏడాది 22 పిల్లలు వంతున ఇచ్చారు. వాటిలో 600పిల్లల వరకు మృతి చెందాయి. ఈ ఏడాది 27 యూనిట్ల కింద మరో విడత 20 పిల్లల వంతున ఇచ్చారు. అందులోనూ 400 వరకు చనిపోయాయి. మిగ తా 61 యూనిట్లు ఇంత వరకు ఇవ్వలేదు. లబ్ధిదారుల వాటా కింద రూ. 810 వంతున చెల్లించినా ఫలితం లేకుండా పోయింది.

అరకొరగా పర్యవేక్షణ

ఉదయగిరి : మండలం తిరుమలాపురం, కృష్ణంపల్లి పంచాయతీల్లో 2016-17 సంవత్సరానికి సంబంధించి పశుసంవర్ధకశాఖ అధికారులు 54 మంది లబ్ధిదారులకు పెరటికోళ్లను పంపిణీచేశారు. ఒక్కో లబ్ధిదారు నుంచి రూ. 810 వంతున డీడీలు తీసుకొని రెండు విడతలుగా పెరటికోళ్లను అందజేశారు. పంపిణీచేసిన పశుసంవర్ధకశాఖ అధికారులు వాటి పర్యవేక్షణపై పూర్తిస్థాయిలో దృష్టిసారించకపోవడంతో కొంత కాలానికి కోళ్లు చనిపోయినట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. కోళ్లను పంపిణీచేసే సమయంలో కోళ్లకు దాణా , మెష్, గిన్నెలు అందజేస్తామని చెప్పిన అధికారులు ఆవైపుగా చర్యలు తీసుకోలేదు. ఎదుగుదల, అనారోగ్య సమస్యల బారినపడకుండా ఉండేందుకు టీకాలు అందించాల్సి ఉన్నా ఆవైపుగా చర్యలు తీసుకోకపోవడంతో మృత్యువాతపడినట్లు చెప్పుకొస్తున్నారు. ఈ ఏడాది ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాల్లేకపోవడంతో పెరటికోళ్ల పంపిణీ జరగలేదు.

పంపిణీలో కక్కుర్తి

పెళ్లకూరు, : పెరటి కోళ్ల పెంపకంలోనూ రాజకీయ కోణం దాగింది. రెండేళ్ల కిందట పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అందించిన కోళ్ల యూనిట్‌లు పెద్దలకు అందజేశారు.సన్న, చిన్నకారు రైతులకు ఇవ్వాల్సి ఉండగా ఎక్కువ స్థితిమంతులు, రాజకీయ పలుకుబడి కగలిన వారికి యూనిట్‌లు అందజేశారు. సామాన్యులు దరఖాస్తు చేసుకున్నా అవన్నీ పక్కన పడిపోయాయి. పెళ్లకూరు, జీలపాటూరు, కలవకూరు గ్రామాల్లో పెత్తందారులకు కోళ్ల యూనిట్‌లు అందించారు. అదే విధంగా చిల్లకూరులో 18 మంది డీడీలు చెల్లిస్తే వారికి ఇవ్వడానికి ఆసక్తి చూపలేదు.

పత్తాలేవు

రాపూరు : వెంకటగిరి నియోజకవర్గంలో పశుసంవర్ధక శాఖ వారు పొదుపు సంఘాలకు రాయితీతో అందజేసిన కోళ్లు చాలా వరకు చనిపోయాయి. రాపూరు మండలంలో ఒక్కో పొదుపు మహిళకు (ఎస్సీ, ఎస్టీ మహిళలకు మాత్రమే)రూ. 810 చెల్లిస్తే 45కోళ్ల లెక్కన రెండు విడతలుగా అందజేశారు. 89 మంది మహిళలకు అందజేశారు. ఒక్కో మహిళ వద్ద 10నుంచి 15కోళ్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ● రాపూరు మండలం రామిరెడ్డిపల్లిలో ఓ మహిళకు 20కోళ్లు పంపిణీ చేస్తే ఒక్కటి కూడా మిగల్లేదు. మొత్తం చనిపోయాయి. బాలాయిపల్లి మండలం చుట్టి గ్రామంలో అనురాధమ్మ అనే పొదుపు మహిళకు 25కోళ్లు అందజేశారు. అందులో నాలుగు మృతిచెందినా మిగతా 21 కోళ్లు మాత్రం గుడ్లు పెడుతున్నాయి.

సంరక్షించుకోవలసిన బాధ్యత లబ్ధిదారులపై ఉంది
లావణ్య, డీఆర్‌డీఏ పీడీ

మన కోడి పథకం పశుసంవర్ధక శాఖకు సంబంధించినది. కేవలం ఐకేపీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశాం. కోళ్లకు వచ్చే వ్యాధులపై అవగాహనతో వైద్య సేవలు అందించవలసిన బాధ్యత ఉంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. అయినప్పటికీ పశుసంవర్ధక శాఖ అధికారులతో మాట్లాడి మిగత యూనిట్లు కూడా అందేటట్లుగా చూస్తాం. వ్యాధులు రాకుండా ముందుస్తు చర్యలు తీసుకునేటట్లుగా చూస్తాం.



వెంకటరెడ్డిపాళెంలో పంపిణీ చేసిన కోళ్లు

నిరుపయోగ బోరు బావులను పూడ్చాలి



మాట్లాడుతున్న డ్వామా పి.డి. హరిత, పక్కనే రమేష్

నెల్లూరు (సంక్షేమం) , న్యూస్‌టుడే: జిల్లాలో నిరుపయోగమైన బోరు బావులను వారం రోజుల లోపల పూడ్చాల్సిందిగా డ్వామా పి. డి. హరిత పేర్కొన్నారు. నెల్లూరు డ్వామా కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల వ్యవసాయ భూముల్లోని బోరు బావుల్లో జరిగిన దుర్ఘటనలను దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ బోరుబావులను వారం రోజుల్లో పూడ్చాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇందుకోసం తహసీల్దారులు, ఎం. పి. డి. ఒ. లు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఉపాధి హామీ ద్వారా చేపట్టిన బోరుబావులు నిరుపయోగంగా ఉంటే వెంటనే సంబంధిత గుత్తేదారులు పూడ్చాలన్నారు. బోరు తీయాలంటే ఆ యాజమాని.. జిల్లా కలెక్టర్, తహసీల్దారు, భూగర్భజలశాఖ అధికారి, ప్రజారోగ్య అధికారి, మున్సిపల్ కమిషనర్ నుంచి విధిగా అనుమతి పొందాలన్నారు. అలాగే బోరు బావి నిర్మించే ఏజెన్సీలు, వినియోగించేవారి పేర్లతో బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. బోరుబావి చుట్టూ సిమెంట్‌తో, లేదా కాంక్రీట్‌తో ప్లాట్‌ఫామ్‌ను నిర్మించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా నిరుపయోగంగా ఉన్నా, ఫైయిల్ అయిన బోరుబావుల వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగితే తహసీల్దార్లు, ఎం. పి. డి. ఒ. లు, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో భూగర్భజలశాఖ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా ఎక్సైజ్ తీరు

అమాయకులపై కేసులు



ఎక్సైజు పోలీస్‌స్టేషన్ ముందు బాధిత కుటుంబాలు

నెల్లూరు(ఎక్సైజు)న్యూస్‌టుడే: మా స్టేషన్ మా ఇష్టం అన్నట్లుగా .. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయన్న నెపంతో ఇందుకూరుపేట ఎక్సైజ్ పోలీసులు అమాయక ఆక్వా కార్మికులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేయడం వివాదాస్పదమైంది. ఇప్పటికే ఇందుకూరు పేట ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పై రాష్ట్ర ఉన్నతాధికారులకు పలు ఫిర్యాదులు వెళ్లాయి. ఆదివారం ఈనాడులో 'తెరచాటు మద్యం అమ్మకాలు' కథనానికి జిల్లా ఎక్సైజు ఉన్నతాధికారులు స్పందించి జిల్లాలో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్న దుకాణాలపై కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా వ్యాప్తంగా దాడులు చేపట్టి దాదాపు 20 కేసులు నమోదు చేశారు. ఇందులో భాగంగా ఇందుకూరు పేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో దుకాణాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించకుండా ఆక్వా గుంటలో పనిచేసే కార్మికులు మద్యం బాటిల్స్ తీసుకోపోతున్నారనే కారణంతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని బెల్టు కేసు నమోదు చేస్తామని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మండలంలో బెల్టుషాపుల్లో అమ్మేవారి పేర్లు జాబితా, అమ్మకాలు జరిగే ప్రాంతాలు ఆయా స్టేషన్‌లలో సమాచారం ఉంటుంది. ఇప్పటి వరకు ప్రతి నెల మామూళ్లు తీసుకుంటున్న ఎక్సైజు పోలీసులు వారిని వదిలేసి ఆక్వా కార్మికులు వద్ద మద్యం బాటిళ్లు ఉన్నాయనే కారణంతో అదుపులోకి తీసుకుని పోలీసులు గందరగోళం సృష్టించారు. ఇటీవల కొత్త పాలసీలో ఇందుకూరుపేట ప్రాంతంలో గుడి, బడి ఉన్న ప్రాంతాలను, గ్రామస్థుల వ్యతిరేకతను కూడా పట్టించుకోని స్థానిక ఎక్సైజు పోలీసులు ఆప్రాంతంలో మద్యం దుకాణానికి అనుమతి ఇచ్చేశారు. ఈ విషయమై రాష్ట్ర ఎక్సైజు కమిషనర్‌కు సమాచారం ఇవ్వడంతో ఎక్సైజ్ మామూళ్ల వసూలు గుట్టు రట్టు అయింది. గుడి సమీపంలో మద్యం దుకాణం పెట్టేందుకు స్థానిక ఎక్సైజు పోలీసులు మద్యం వ్యాపారికి సహకరించినట్లు ఉన్నతాధికారుల పరిశీలనలో తేలింది. దీనిని సీరియస్‌గా తీసుకున్న డిప్యూటి కమిషనర్ తక్షణం దుకాణం తొలగించాలనే ఆదేశాలతో.. అక్కడి నుంచి ఎక్సైజు పోలీసులు దుకాణం వేరే ప్రాంతానికి మార్పు చేశారు. ఇందుకూరుపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మద్యం దుకాణాలలో ఉల్లంఘనలు పరిశీలన చేసి అక్రమ అమ్మకాలను నిరోధించాల్సిన ఎక్సైజు పోలీసులు వాటిని గాలికొదిలేసి అమాయక కార్మికుడిపై కేసు పెట్టడంతో ఆ గ్రామస్థులు, బాధితుడి రక్త సంబంధీకులు ఇందుకూరు పేట ఎక్సైజ్ స్టేషన్ వద్దకు చేరుకుని నిరసన చేపట్టారు. బాటిల్స్‌పై ఉన్న నెంబరు ఆధారంగా అమ్మకం చేసిన దుకాణదారుడిని బాధ్యుని చేయాల్సి ఉంది. ఇటువంటివాటిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

అక్రమ కేసులపై పరిశీలన
ఎక్సైజు సూపరింటెండెంట్ బలరామకృష్ణ

ఇందుకూరుపేట ఎక్సైజు పోలీస్‌స్టేషన్‌లో ఆక్వా కార్మికుడిపై బెల్టు అమ్మకాల కేసు నమోదుపై పరిశీలన చేస్తాం. అక్రమ కేసులు అమాయకులపై నమోదు చేయమని చెప్పలేదు. కేవలం నిబంధనలు ఉల్లంఘన చేస్తున్న మద్యం దుకాణాలను పరిశీలించి అక్రమాలను నిరోధించాలని జనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మాత్రమే ఆదేశాలు జారీ చేశాము. ఇందుకూరుపేటలో జరిగిన సంఘటనపై వివరాలు సేకరిస్తాము.

మెము రద్దు : పలు రైళ్లదారి మళ్లింపు

గూడూరుపట్టణం, న్యూస్‌టుడే : గూడూరు - చెన్నై రైల్వే మార్గంలో చెన్నై సమీపంలో రైల్వే లైను పనులు జరుగుతుండడంతో నెల్లూరు - చెన్నై, చెన్నై - నెల్లూరు మెము రైలును రైల్వే అధికారులు మంగళవారం రద్దు చేశారు. ఆ మార్గంలోని పలు రైలు ఆలస్యంగా నడుస్తున్నాయి. విజయవాడ, హైదరాబాద్ తదితర దూరప్రాంతాల నుంచి చెన్నై వైపు వెళ్లే రైళ్లను ప్రత్యామ్నాయంగా రేణిగుంట మీదుగా రాకపోకలను చేస్తున్నారు. మెము రద్దుతో గూడూరు రైల్వే జంక్షన్‌లో ప్రయాణికులు ముందస్తు సమాచారం లేకపోవడంతో అవస్థలు పడ్డారు. రైల్వే అధికారులు సరైన సమాచారం ఇవ్వాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

పక్కా ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు సాధ్యం : డీఈవో



మాట్లాడుతున్న విద్యాశాఖాధికారి మువ్వా రామలింగం

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులు పక్కా ప్రణాళిక సిద్ధంచేసుకొని విద్యాబోధన అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి మువ్వారామలింగం పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని గోల్డెన్ జూబ్లి హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో గ్యాస్ కనెక్షన్ ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల నిధుల నుంచి వెచ్చించి గ్యాస్ కనెక్షన్ పొందాలని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు నామినేషన్స్ పంపించాలని సూచించారు. మండల కమిటీ ద్వారా వీరిని ఇద్దరిని ఎంపికచేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని అన్ని పాఠశాలల్లో ఉదయం పూట నిర్వహించేలా చూడాలన్నారు. సాయంత్రం మండల కేంద్రంలో ఉపాధ్యాయులు నిర్వహించాలని తెలిపారు. స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలను సెప్టెంబర్ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించాలని తెలిపారు. సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు అధికారి విశ్వనాధ్ మాట్లాడుతూ జిల్లాలో 18040 మంది పిల్లలను యాప్‌లోఅప్‌లోడ్ చేశామన్నారు. మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెఠ్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్‌పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్

01:15 ఫ్రూట్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 నా షో నా ఇష్టం

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మువ్వగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడొ చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

SVBC (TTD): **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలీమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

HBO: **ఉదయం:** 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, **మధ్యాహ్నం:** 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, **సాయంత్రం:** 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, **రాత్రి:** 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

జీవన ఎరువులతో ప్రయోజనాలు

నేలలో ఉన్న పోషకాలను మొక్కలకు అందించేందుకు దోహదపడే వాటిని జీవన ఎరువులు అంటారని కొత్తచెరువు వ్యవసాయ అధికారి సతీష్‌బాబు తెలిపారు.

జీవన ఎరువుల్లో నేలకు, పంటలకు మేలు చేసే కోట్లాది సూక్ష్మజీవులు ఉంటాయి. ఈ సహజ ఎరువులను ఉపయోగించడం సులువు. కాలుష్యం ఉండదు. పంటకు, భూమికి ఎలాంటి హాని కలిగించవు. సేంద్రియ ఎరువుల కొరత, రసాయన ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్న పరిస్థితుల్లో జీవన ఎరువుల ప్రాధాన్యం రోజు రోజుకు పెరుగుతోంది. జీవన ఎరువుల వాడకంతో నేలలో సూక్ష్మజీవుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతాయి. దీంతో నేల ఆరోగ్యం, పంట దిగుబడి, నాణ్యత అధికమవుతాయి.



అజొల్లా

జీవన ఎరువులు – రకాలు: జీవన ఎరువులు రెండు రకాలు. నత్రజనిని స్థిరీకరించేవి. భాస్వరాన్ని మొక్కలకు అందుబాటులోకి తెచ్చేవి. రైజోబియం, అజటోబాక్టరు, అజోస్పైరిల్లం, అసిటోబాక్టరు, ఆల్గే, అజొల్లాలు నత్రజనిని అందించే వాటిలో ప్రధానమైనవి. వీటిని వరి, వేరుసెనగ, పప్పుజాతి పంటల్లో ఉపయోగించడం వల్ల 30శాతం రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చు. భాస్వరాన్ని అందించడానికి ఫాస్ఫోబాక్టీరియా, మైకోరైజా జీవన ఎరువులు పనిచేస్తాయి. మైకోరైజా రకాలు నేలలో స్థిరంగా ఉండే భాస్వరాన్ని మొక్కల వేర్లకు అందిస్తాయి. సూక్ష్మజీవులు, శిలీంద్రాలు భాస్వరాన్ని కరిగించి, మొక్కలకు ఈ పోషకాన్ని అందుబాటులోకి తీసుకువస్తాయి. జీవన ఎరువులను అన్ని రకాల నేలలకు ఉపయోగించవచ్చు.

పంట నాణ్యత, రుచి కూడా పెరుగుతుంది. నత్రజని, భాస్వరం జీవన ఎరువుల వినియోగంతో అధిక ప్రయోజనం ఉంటుంది. నీలి ఆకుపచ్చనాచు నాలుగు కిలోలు, 100 కిలోల అజొల్లాను ఎకరా వరి పొలంలో నేరుగా వెదజల్లాలి. ఇవి చేలో వృద్ధి చెంది, పంటకు అవసరమైన నత్రజనిని అందిస్తాయి. రైజోబియం, అజటోబాక్టరు, అజోస్పైరిల్లం, అసిటోబాక్టరు కల్చరును విత్తనశుద్ధికి, సేంద్రియ ఎరువులో కలుపుకుని దుక్కిలో వెదజల్లాలి. భాస్వరపు జీవన ఎరువులైన ఫాస్ఫోబాక్టీరియా, మైకోరైజాలను రెండు కిలోల చొప్పున పశువుల ఎరువులో కలిపి చల్లితే మొక్కకు అవసరమైనపుడు, భాస్వరం అంది రోగకారకాల ప్రవేశాన్ని నిరోధిస్తుంది.

జీవన ఎరువుల ఉపయోగంలో జాగ్రత్తలు: జీవన ఎరువులను వేడి, వెలుతురు ఉన్న ప్రదేశాల్లో కాకుండా చల్లని ప్రదేశాల్లో ఉంచాలి. రసాయక ఎరువులు, పురుగు మందులతో కలిపి వాడకూడదు. విత్తనశుద్ధి చేయాలనుకుంటే.. మొదట శిలీంద్ర నాశనులతో శుద్ధిచేసిన 24 గంటల తరువాత విత్తనానికి జీవన ఎరువులను పట్టించాలి. జీవన ఎరువుల ప్యాకెట్లపై ముద్రించిన గడువు లోపు వాటిని వినియోగించాలి. గడువు దాటిని జీవన ఎరువులను ఉపయోగించకూడదు.

– న్యూస్‌టుడే, కొత్తచెరువు

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ప్రధానంగా ఉష్ణమండల పంట. ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. పుష్పించే దశలో పొడి వాతావరణం, కాయ ఏర్పడే దశలో అధిక తేమ, 50-75 సెం.మీ. వర్షపాతం సీతాఫలం పంటకు అనుకూలం. చౌడు, క్షార గుణం కలిగిన నేలల్లో మినహా అన్ని రకాల నేలల్లోనూ సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు సైతం సీతాఫలం సాగుకు అనుకూలం.

మొక్కలు నాటే విధానం: 60×60×60 సెంటీమీటర్ల పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రాముల ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కొమ్మల కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి. అడ్డదిడ్డంగా ఉన్న కొమ్మలను కత్తిరించాలి.

★ మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

★ కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రాములు నత్రజని, 125 గ్రాములు భాస్వరం, 125 గ్రాములు పొటాష్ వేసుకోవచ్చు.

క్లిక్ కొడితే పురపాలకం కళ్ల ముందే

జిల్లాల్లోని పట్టణాల్లో భూ గుర్తింపు సర్వే(జీఐఎస్) పూర్తయితే పురపాలకం పూర్తి స్వరూపం తెలిపే మ్యాప్ క్లిక్ కొడితే కంప్యూటర్ తెరపై కనిపిస్తుంది. జిల్లాలోని నెల్లూరు నగరం, ఐదు పురపాలకాలు, ఒక నగర పంచాయతీ పరిధిలో ఈ సర్వే చేపట్టనున్నారు. మొత్తం 1,79,684 ఇళ్లను సర్వే చేయనున్నారు. సర్వే చేసే 59 అంశాలకు సంబంధించిన సూచికలతో శాటిలైట్ చిత్రపటాలు(మ్యాప్‌లు) సిద్ధం చేస్తారు. ఇందులోని అంశాలు పరిశీలిస్తే..



సర్వే పూర్తయితే అన్ని సూచికలతో సిద్ధం అయ్యే మాప్

న్యూస్‌టుడే, ఆత్మకూరు

పట్టణాలకు సంబంధించిన సవివర చిత్రపటం(మ్యాప్) సిద్ధం కానుంది. ఉత్తర నైరుతి మూలలోని బ్రిటీష్‌కాలం నాటి సర్వే రాయిని గుర్తించి దాని నుంచి కొలతలు తీసుకొని పురపాలకం విస్తీర్ణం మూల చిత్రపటాన్ని సిద్ధం చేశారు. ఇందులో 59 అంశాలకు చెందిన సూచికలు చేర్చడంతో పూర్తి స్వరూపం వస్తుంది. పురపాలక సరిహద్దు, వార్డుల సరిహద్దు, జోన్‌ల సరిహద్దు, పన్నుల కేటగిరి సరిహద్దు, పారిశ్రామిక ప్రాంతం, కాలనీల సరిహద్దు, మురికివాడల సరిహద్దు, భవనాలు, ప్లాట్‌లు, కాలువలు, తాగునీటి ట్యాంక్‌లు, డ్రెయిన్ల విధానం, మాన్‌హోల్స్ తదితర అన్ని వివరాలు సేకరిస్తారు.

హోర్డింగ్‌లు, రహదారులు, తాగునీటి శుద్ధి ప్లాంట్‌లు, ఫైర్‌స్టేషన్, వీధి దీపాలు, వంతెనలు, ఫైఓవర్లు, ఉద్యానవనాలు, బావులు, చేతిపంపులు,, సామూహిక మరుగుదొడ్లు, సెల్ టవర్లు, తాగునీటి పంపిణీ వ్యవస్థ, ట్రాఫిక్, రైల్వేలైన్, స్టేషన్, బస్‌స్టేషన్, విద్యుత్తు సరఫరా వ్యవస్థ, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల లాండ్‌మార్క్ ఆటో, కారు స్టాండ్‌లు తదితర అంశాలు అన్ని సర్వేలో చోటు చేసుకొంటాయి.

పురపాలకం, వార్డు, వీధి, ఇంటి నెంబర్‌తో చిత్రపటం ఉండటంతో ప్రతి ఇంటికి వెళ్లే మార్గాన్ని ఈ చిత్రపటంలో చూడవచ్చు. పురపాలకం స్వరూపం, కట్టడాల అసలు కొలతలు అన్ని కచ్చితత్వంతో నమోదు కానున్నాయి. దాంతో సిబ్బంది చేతివాటంతో కొలతల్లో తేడాలు చూపి పన్నులు మినహాయింపు పొందిన వారికి అసలు కొలతలతో పన్నులు పెరగనున్నాయి.

పురపాలకాల్లో ప్రభుత్వం అందజేసిన పక్కా గృహాలకు ఏడాదికి రూ. 2 మాత్రమే పన్ను వేయాలి. సరైన రికార్డుల నిర్వహణ లేక ఈ విధానం అమలు కావడం లేదు. సర్వేలో ప్రభుత్వం అందజేసిన పక్కాగృహాల వివరాలు నమోదు చేస్తారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొలతలు ఉన్న ఈ గృహాలకు పన్ను భారం తగ్గనుంది. మూడు అంకణాల లోపు కొలతలు ఉన్న ఇళ్లకు, ప్రభుత్వమే కట్టించి ఇచ్చిన కాలనీలకు ఈ మినహాయింపు వర్తిస్తుంది.

ఒక వీధిలో ఎక్కడ స్తంభం ఉంది. దానికి వీధిలైటు ఉందా లేదా, ఆ వీధిలో ఉన్న చెట్లు ఎన్ని.. ఇలా అన్ని వివరాలతో సర్వే నమోదు చేస్తారు. దాంతో చిత్రపటంలోని పురపాలకాల వసతులు, ఆర్థిక స్థితి తదితర అన్ని వివరాలు కళ్ల ముందు ఉంటాయి. ప్రభుత్వం నిధుల కేటాయింపునకు ప్రాధాన్య క్రమం పాటించేందుకు ఇవి ఉపయోగపడతాయి. ఇలా సర్వే పూర్తయి సిద్ధం చేసిన చిత్రపటంపై క్లిక్ కొడితే మొత్తం పురపాలక స్వరూపం కళ్ల ముందు ఉంటుంది.

బహుళ ప్రయోజనాలు

– ఆత్మకూరు కమిషనర్ శ్రీనివాసరావు

జీఐఎస్ సర్వేతో బహుళ ప్రయోజనాలున్నాయి. ప్రభుత్వ పక్కాగృహాలు ఉన్నవారికి సముదాయక పన్ను రాయితీ వర్తిస్తుంది. పురపాలక సమస్యలపై పూర్తిస్థాయి సమాచారం లభిస్తుంది. అభివృద్ధి ప్రణాళికకు తోడ్పాటుగా ఉంటుంది.



మాట్లాడుతున్న జిల్లా సమన్వయకర్త సరళ

చెత్త సంపద కేంద్రంతో ప్రయోజనం

రాజువారిచింతలపాలెం(కావలి గ్రామీణం): న్యూస్‌టుడే : చెత్త నుంచి సంపద తయారుచేసే కేంద్రాలతో పంచాయతీలకు ఎన్నో ఉపయోగాలున్నాయని సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ జిల్లా కోఆర్డినేటర్ సరళ పేర్కొన్నారు. మంగళవారం రాజువారిచింతలపాలెం గ్రామంలో చెత్త నుంచి సంపద తయారు చేసే విధానంపై కావలి, జలదంకి, కొండాపురం, కలిగిరి మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, అంగన్‌వాడీ , వెలుగు, ఉపాధి హామీ, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తడి పొడి చెత్త వేరు చేసి సంపద తయారు చేస్తారన్నారు. సేంద్రియ ఎరువుతో 16 రకాల పోషకాలు భూమికి అందుతాయన్నారు. ఈ ఎరువులు పంటలకు వాడితే అధిక దిగుబడి సాధించవచ్చు న్నారు. గ్రామ సర్పంచి మల్లికార్జున మాట్లాడుతూ గ్రామస్థుల గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. అనంతరం అధికారులు గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ జిల్లా సంధానకర్త ప్రసాద్, పంచాయతీ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, కావలి, కొండాపురం, జలదంకి, మండలాల ఎంపీడీవోలు జ్యోతి, నాగరాజకుమారి, రవీంద్ర, కావలి, జలదంకి, కొండాపురం మండలాల తహసీల్దార్లు కృష్ణారావు, జాన్‌ప్రభాకర్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

బాలికపై కన్నతండ్రి అత్యాచారం

ఓజిలి, న్యూస్‌టుడే : కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రే రాక్షసుడిగా మారి సభ్య సమాజం తలదించుకునేలా కామంతో కళ్లు మూసుకుపోయి పశువులా మారి 12 ఏళ్ల కన్న కూతురిపై ఆరు నెలలుగా అత్యాచారం చేస్తూ ఆ బాలికను గర్భవతిని చేసిన ఘటన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఓజిలి మండలంలోని వైద్యశాలలో మంగళవారం వెలుగుచూసింది. వైద్యులు, బాధితుల కథనం మేరకు నాయుడుపేట మండలంలోని ఓ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తికి 15ఏళ్ల కిందట వివాహం జరిగింది. ఈ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు. ఎనిమిదేళ్ల కిందట దంపతులు విడిపోయి వేర్వేరుగా వివాహం చేసుకున్నారు. ఈక్రమంలో ఇద్దరు కుమార్తెలను తండ్రి తన సంరక్షణలోనే ఉంచుకున్నాడు. పెద్ద కుమార్తెకు వివాహం చేశాడు. రెండో కుమార్తె 12 ఏళ్ల బాలిక తండ్రితోనే ఉంటోంది. ఈక్రమంలో ఆరు నెలల కిందట బాలికపై కన్నేసిన ఆ కామాంధుడు బాలికను భయపెట్టి అత్యాచారం చేశాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే చంపేస్తానంటూ బెదిరించి పలు సార్లు బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక నిరాకరించడంతో ఇష్టానుసారంగా కొట్టి చిత్రహింసలకు గురి చేసి తన కామవాంఛను తీర్చుకునేవాడు. ఈ క్రమంలో అసలు తల్లి పది రోజుల కిందట బాలికను తాను నివాసం ఉంటున్న ప్రాంతానికి తీసుకువచ్చింది. మూడు రోజులుగా బాలిక కడుపులో నొప్పిగా ఉందనడంతో బాలికను వైద్యశాలకు తీసుకువెళ్లి వైద్యులకు చూపించింది. వైద్యులు బాలికను పరీక్షించగా గర్భిణి అని గుర్తించారు. వెంటనే తల్లి బాలికను నిలదీయగా జరిగిన విషయాన్ని చెప్పింది. వెంటనే వైద్యులు నాయుడుపేటలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లి పరీక్షించగా బాలిక నాలుగో నెల గర్భిణి అని తేలింది. దీంతో వైద్యులు వెంటనే విషయాన్ని ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందించి బాలికను, బాలిక తల్లిని వారికి అప్పగించారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకట శేషమ్మను వివరణ కోరగా తండ్రి కారణంగా బాలిక గర్భందాల్చిన విషయం వాస్తవమేనని ఈ విషయాన్ని జిల్లా అధికారులకు సమాచారం అందించామని వారు వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

ప్రియుడే కాల యముడు

సెల్‌ఫోన్ ఆధారంగా పట్టివేత



హంతకుడు, అతని మిత్రులను చూపుతున్న వలయాధికారి

వెంకటగిరి, న్యూస్‌టుడే : వెంకటగిరి పట్టణం ఎన్టీఆర్ కాలనీలో ఈ నెల 9న పట్టపగలే జరిగిన హత్య మిస్టరీ ఎట్టకేలకు వీడింది. ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న లక్ష్మి ఆశాజ్యోతిని ఆమె నివాసంలోనే అత్యంత కిరాతకంగా గొంతు కోసి చంపేశారు. ఈ హత్య పట్టపగలే జరగడం, ఆ సమయంలో ఎలాంటి కేకలు వినపడకపోవడంతో స్థానికంగా అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. జిల్లా కేంద్రం నుంచి జాగిలాన్ని రప్పించారు. క్లూస్‌టీం వారు వేలిముద్రలు సేకరించారు. ఘటన స్థలంలో హత్యకు ఉపయోగించిన కత్తి, ఇతర ఆధారాలు పోలీసులకు లభ్యం కాలేదు. దీంతో పోలీసులు ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించారు. మృతురాలి చరవాణి కూడా కనిపించకపోవడంతో ఆ దిశగా దృష్టి పెట్టారు. కాల్‌డేటాను సేకరించి ఆమెతో పరిచయం ఉన్న వారి వివరాలు సమగ్రంగా సేకరించారు. వందల నెంబర్ల నుంచి ప్రధానమైన నెంబర్లపై దృష్టి సారించారు. ఈ క్రమంలో మాయమైన మృతురాలి సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా చిత్తూరు జిల్లా తొట్టంబేడు మండలం చోడవరం గ్రామానికి చెందిన ఎల్లసిరి అశోక్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఇతను లక్ష్మి ఆశాజ్యోతికి ప్రియుడు. తన కుమారుడి మొదటి పుట్టిన రోజును ఘనంగా నిర్వహించుకొనేందుకు తనకు కొంత నగదు అవసరమని, సర్దుబాటు చేయాలని ఆమెను అడిగాడు. నగదు ఇస్తానని చెప్పడంతో ఆమె ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో అశోక్‌ను ఇంటిలో ఉంచి ఆమె బయటకు వెళ్లింది. ఆ సమయంలో నీ సంగతి చూస్తానని చెప్పి వెళ్లింది. దీంతో అశోక్ తనను పోలీసులకు పట్టిస్తుందనే అనుమానంతో ఇంటిలో ఉన్న కత్తిని తన వద్ద దాచి ఉంచాడు. ఈలోగా లోపలకు వచ్చిన ఆశాజ్యోతిని మాటల్లో పెట్టిన అతడు ఆమెను వెనుక నుంచి గట్టిగా పట్టుకుని అరవకుండా నోటికి చేతిని అడ్డుపెట్టి గొంతు కోశాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య పెనుగులాట జరగడంతో మరింతగా రెచ్చిపోయి గొంతును మరోసారి బలంగా కోశాడు. వీపుపై మూడుసార్లు కత్తితో పొడిచాడు. ఆమె కింద పడి చనిపోయిన తరువాత హంతకుడు నింపాదిగా ముందు గదిలో బీరువాలోని వస్తువులను చిందరవందర చేశాడు. హత్యకు ఉపయోగించిన కత్తిని శుభ్రంగా కడిగి తన వెంట తీసుకువెళ్లాడు. హత్య చేసే సమయంలో దుస్తులపై రక్తం మరకలు పడడంతో మృతురాలి భర్త చొక్కాను తీసుకుని తొడుక్కుని వెళ్లాడు. ఆమె మెడలో ఉన్న బంగారు సరుడు, కమ్మలు, ఉంగరం తీసుకువెళ్లాడు. వీటిని కుదువ పెట్టి తన కుమారుడి పుట్టిన రోజును ఘనంగా నిర్వహించాడు. మృతురాలి సెల్‌ఫోన్‌ను తన భార్యకు ఇచ్చాడు. ఈ ఫోన్ ఆధారంగా హంతకుడు పట్టుపడినట్లు వలయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. అతడి నుంచి బంగారు వస్తువులు, హత్యకు ఉపయోగించిన కత్తి, ద్విచక్రవాహనం సహా అతనికి తోడుగా ఉన్న చీకవోలు పెంచలయ్య, ఓజిలి సురేష్, వల్లివేడు క్రాస్‌రోడ్డు వద్ద ఉండగా అరెస్టు చేసినట్లు వలయాధికారి తెలిపారు. వారిని న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. తొలుత ఆశాజ్యోతిని భర్త లలితబాబు, దుకాణంలోని గుమస్తా హత్య చేసి ఉంటారనే అనుమానంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వీరు కాకుండా మరో నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఎట్టకేలకు వీరు హత్య చేయలేదని నిర్ధరించుకుని విడిచి పెట్టారు.

బహిరంగ మార్కెట్‌లో అంగన్‌వాడీ కోడిగుడ్లు



విక్రయించిన అంగన్‌వాడీ కోడిగుడ్లు

నార్తుమోపూరు(అల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని నార్తుమోపూరు గ్రామంలో బహిరంగ మార్కెట్‌లో అంగన్‌వాడీ కోడిగుడ్లు అమ్మకాలు సాగుతున్నాయి. గ్రామంలోని ఓ అల్పాహార దుకాణంలో కోడిగుడ్లు విక్రయాలు జరుగుతుంటాయి. స్థానికంగా ఉండే పిల్లలు కోడిగుడ్లు కొనుగోలులో ఈ గుడ్లు విషయం మంగళవారం బయటకు వచ్చాయి. 9 గుడ్లు రూ.30లకు విక్రయాలు చేసినట్లు తెలిసింది. పౌష్టికాహార రూపంలో ఇవ్వాల్సిన గుడ్లు బహిరంగ మార్కెట్‌కి రావడం చర్చనీయాంశంగా మారింది. అంగన్ వాడీ కేంద్రాల్లో మాత్రమే ఉండే ఈ కోడిగుడ్లు బయటకు ఎలా వచ్చాయి. ఏ కేంద్రం నుంచి వచ్చాయనేది అధికారుల విచారణలో తెలియాల్సి ఉంది. ఈ గుడ్లు విక్రయాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎదురు చూపులు ఫలించాయి..!

సర్వశిక్షాభియాన్ సిబ్బంది జీతాల పెంపు ● జిల్లాలో 884 మందికి ప్రయోజనం



ఎస్ఎస్ఏ, విద్యాశాఖ కార్యాలయం

నెల్లూరు(కలెక్టరేట్, విద్య), న్యూస్‌టుడే: సర్వశిక్షాభియాన్ సిబ్బంది వేతనాలు పెరిగాయి. ఏళ్లతరబడి ఎదురు చూస్తున్న వేతనాల పెంపు ప్రక్రియ ఎట్టకేలకు అమల్లోకి వచ్చింది. దాంతో జిల్లాలోని సర్వశిక్షాభియాన్, విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న వందలాది మందిలో ఆనందం వెల్లివిరుస్తోంది. గత కొన్నేళ్లుగా నెలకు రూ. ఐదారు వేలు..చాలీచాలని వేతనాలతో భారంగా జీవనం సాగించాల్సి వచ్చేది. అప్పుల పాలయ్యేవారూ లేకపోలేదు. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో వారందరికీ ఊరట కలిగింది. ఎస్ఎస్ఏలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనం రూ. 12వేలకు తక్కువ కాకుండా నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు ప్రాజెక్టు సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు నుంచే సిబ్బంది వేతనాల వర్తిస్తాయి.

జిల్లాలో ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో మొత్తం 884 మంది సిబ్బంది పని చేస్తున్నారు. సీఆర్‌పీలు 301 మంది, కేజీబీవీలల్లో 200 మంది, ఐఈఆర్‌టీలు, ఆయాలు 92 మంది, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు 134 మంది, ఎంఐఎస్, కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు మండలానికి ఇద్దరు చొప్పున 92 మంది, ఎస్ఎస్ఏ మెసెంజర్లు 47 మంది, సర్వశిక్షాభియాన్ జిల్లా కార్యాలయంలో మరో 18 మంది వివిధ సేవలు అందిస్తున్నారు. వీరందరికీ జీతాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అన్ని విభాగాల వారికి జీతాలు రూ. 5వేల తక్కువ కాకుండా పెరిగాయి. ఇటీవల వరకు పార్టుటైం ఇన్‌స్ట్రక్టర్లకు పాఠశాలల్లో రూ. 6వేలు, కేజీబీవీలో రూ.5వేలు చెల్లించేవారు. వీరికి వేతనం రూ. 12వేలు చేశారు. ఎస్‌వోలకు రూ.20వేలు ఇచ్చేవారు. వారికి ప్రస్తుత వేతనం రూ.25వేలకు పెంచారు. ఇలా అన్ని విభాగాల్లోనూ జీతాలు పెంచారు. కనీస వేతనం రూ. 12వేలుగా నిర్ణయించారు. మండల స్థాయి సిబ్బంది 8 విభాగాల్లో ఉన్నారు. కేజీబీవీ సిబ్బంది 13 విభాగాల్లో సేవలు అందిస్తున్నారు. పెరిగిన జీతాల కారణంగా వీరంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పదోతరగతి

సాంఘికశాస్త్రం

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?

రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^{\circ}4' – 37^{\circ}6'$ ఉత్తర అక్షాంశాలు, $68^{\circ}7' – 97^{\circ}25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.


ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?

జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.


ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.



జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..

Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు Jobs

ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*
★ ఇస్రోలో అప్రెంటీస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*
★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: *15 సెప్టెంబరు*
★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: *4 సెప్టెంబరు*



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
✦ వ్యవధి: ఏడాది.
✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
✦ స్టయిపెండ్: నెలకు రూ. 4000 చెల్లిస్తారు.
✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: ***31 ఆగస్టు***
వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటీస్ - 80, టెక్నీషియన్ అప్రెంటీస్ - 59)
✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***
✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 32.
✦ రిజిస్ట్రార్ - 1.
✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
✦ జూనియర్ ఇంజినీర్ - 3. ✦ స్టాఫ్ నర్స్ - 4
✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..
www.eenadupratibha.net

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 15116
✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
✦ పట్వారీ - 140
✦ లీగల్ అసిస్టెంట్ - 13
✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
✦ ప్రైమరీ టీచర్ - 4366
✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
✦ డ్రాయింగ్ టీచర్ - 295
✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్సెస్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
✦ మ్యూజిక్ టీచర్ - 46
✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేదీ: ***15 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్‌ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 16
✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేదీ: ***31 ఆగస్టు***
వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: 36
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్‌ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీడీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేదీ: ***6 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి). అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.
లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.
✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.

✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

✦ **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✦ చివరి తేదీ: ***4 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.


✦ సీట్ల సంఖ్య: 23.
✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ. 750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ. 350) జత చేసి పంపాలి.
✦ పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

✦ చివరి తేదీ: 31 ఆగస్టు
వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

ప్రత్యామ్నాయ పంటలపై ముందస్తు ప్రణాళిక

మార్కెట్ ఫీజు వసూళ్లు సక్రమంగా చేయండి ● జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాల్లో నీరు లేనందున రబీ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా పరిపాలనాధికారి రేవు ముత్యాలరాజు సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబరులో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రైతు సంక్షేమంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సాయిల్ హెల్త్ కార్డులు రైతులకు నూరు శాతం పంపిణీ చేయాలన్నారు. పంపిణీ చేయకుండా తప్పుడు రిపోర్టులు తయారు చేసే ఏడీలపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మైక్రో న్యూట్రియంట్స్ (జిప్సం, జింక్ సల్ఫేట్, బోరాను) 33 శాతం మాత్రమే అందించారని అత్యధికంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. విత్తనాల సరఫరా సకాలంలో సక్రమంగా చేయాలన్నారు. సీజేఎఫ్ఎస్ ల్యాండ్స్‌లో ఎవరైతే పొజిషన్‌లో ఉంటారో, ఎవరి పేరైతే అడంగల్‌లో ఉంటుందో వారికి లోన్ ఎలిజిబుల్ కార్డులు తహసీల్దారుల సమన్వయంతో పంపిణీ చేయాలన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమానికి రైతులు అధికంగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్ ఫీజు వసూళ్లు, రైతు బంధు పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కలెక్టరు ఆయా అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి జేసీ వెంకటసుబ్బారెడ్డి, అగ్రికల్చర్ జేడీ చంద్రానాయక్, మార్కెటింగ్, వ్యవసాయశాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టరు ముత్యాలరాజు


సమావేశానికి హాజరైన వ్యవసాయ, మార్కెటింగ్ శాఖాధికారులు

త్వరతిగతిన భూసేకరణ పనులు

నెల్లూరు(కలెక్టరేట్) : జిల్లాలో భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టరు రేవు ముత్యాలరాజు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబరులో తెలుగుగంగ, సోమశిల భూసేకరణ, నీరు-ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు గంగ ప్రాజెక్టు కాలవలు మిగిలిపోయిన పనులు సత్వరమే పూర్తిచేయాలన్నారు. ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్‌కు సంబంధించిన భూ సేకరణ, అలాగే సోమశిల ప్రాజెక్టు ఉత్తర కాలువ, కావలి కాలువ పనులు, భూసేకరణ, సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీ, కండలేరు ఎడమకాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరతిగతిన పూర్తిచేయాలన్నారు. నీరు-ప్రగతి పనులన్నింటిని నిబంధనల ప్రకారమే ఉండాలన్నారు. 1092 పనులు మాత్రమే పురోగతిలో ఉన్నాయని, మిగిలిన పనులు మొదలు పెట్టి సెప్టెంబరు నెలాఖరుకు పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో తెలుగుగంగ ప్రత్యేక కలెక్టరు పి. ప్రశాంతి, ఎస్ఈ కెవి రమణ, ఇరిగేషన్ ఎస్ఈ ప్రసాద్‌రావు, డిప్యూటీ ఎస్ఈ వీరకుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల రిజిస్ట్రేషన్లు డిసెంబరు నెలాఖరుకు పూర్తిచేయాలి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఈఏడాది డిసెంబరు నెలాఖరుకు ఉద్యానశాఖ ద్వారా రైతుల రిజిస్ట్రేషన్లను పూర్తి స్థాయిలో చేసేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టరు ముత్యాలరాజు సూచించారు. ఈమేరకు మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో డీఆర్‌డీఏ, ఉద్యానవన శాఖ, ఏపీఎంబీపీ, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక డ్రైవ్ లద్వారా రైతుల రిజిస్ట్రేషన్ నమోదు చేయాలన్నారు. తరచూ తనిఖీలు నిర్వహించాలని కోరారు. పరిపాలనా అనుమతులు, బయోమెట్రిక్, ఇతర అంశాలపైనా కలెక్టరు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టరు రమణరావు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ లావణ్యవేణి, ఉద్యానవనశాఖ సహాయ సంచాలకులు ఉమాదేవి, అనురాధ, ఉద్యానవనశాఖాధికారులు, యంఐఈవోలు పాల్గొన్నారు.